



# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 95 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | ఆదివారం 28 డిసెంబర్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-


## ఇకపై మహిళల పట్ల చులకనగా మాట్లాడబోను : శివాజీ



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** మహిళలపై అవమానకర వ్యాఖ్యల వ్యవహారంలో సినీ నటుడు శివాజీకి తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఇటీవల నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలోనే శివాజీ శనివారం నగరంలోని మహిళా కమిషన్ కార్యాలయానికి వెళ్లారు. ఇకపై మహిళల విషయంలో చులకనగా మాట్లాడబోనని తెలిపారు. ఇటీవల దండోరా సినిమా ఈవెంట్ సందర్భంగా మహిళలపై శివాజీ అవమానకర వ్యాఖ్యలు చేశారని, అవి ప్రజల్లో విస్తృతంగా ప్రచారం అవుతున్నాయని గమనించినట్లు మహిళా కమిషన్ తెలిపింది. ఈమేరకు సుమోటోగా విచారణ మిగతా .. 2లో..

## ఢిల్లీలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం ప్రారంభం




**విశ్వం వాయిస్ న్యూస్ :** ఢిల్లీలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశం ప్రారంభమైంది. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ సీనియర్ నేత శశిథరూర్‌తో సహా అనేకమంది హాజరయ్యారు. వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికలకు సంబంధించి వ్యూహాలు రూపొందించడం, ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన జీ రామ్ జీ బిల్లుకు వ్యతిరేకంగా తదుపరి తీసుకోవాల్సిన చర్యలతో సహా పలు కీలక అంశాలపై ఇందులో చర్చించనున్నట్లు తెలుస్తోంది. సమావేశం ప్రారంభానికి ముందు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మిగతా .. 2లో..




### నాడు రాజకీయ తరగతులు..

# నేడు విద్యాబుద్ధులు..




- గండిపేట గుర్తులు... అలనాటి స్మృతులు
- విలువలతో కూడిన విద్యను అభ్యసించండి
- కార్యకర్తల పిల్లలకు చదవు చెప్పేందుకు విద్యా సంస్థలు స్థాపించాం
- దేశం మెచ్చే విద్యా సంస్థగా ఎన్టీఆర్ విద్యా సంస్థలు వెలుగొందాలి
- ఎన్టీఆర్ పట్టుదలే నారా భువనేశ్వరికి వచ్చింది
- ఎన్టీఆర్ విద్యా సంస్థల వార్షికోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబు

**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** గండిపేట ప్రాంగణానికి రాగానే పాత స్మృతులు... అలనాటి జ్ఞాపకాలు గుర్తుకు వస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. హైదరాబాద్‌లోని గండిపేటలో శనివారం ఎన్టీఆర్ విద్యా సంస్థల వార్షికోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబు, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పాల్గొన్నారు. కాలినడకన తిరుగుతూ ఎన్టీఆర్ స్కూల్ ప్రాంగణాన్ని సీఎం చంద్రబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు ఎన్టీఆర్ ఎడ్యుకేషనల్ సంస్థకు చెందిన విద్యార్థులు గాడ్ ఆఫ్ ఆనర్ సమర్పించారు. అక్కడ ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను సీఎం చంద్రబాబు దంపతులు ఆసక్తిగా తిలకించారు. జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."గండిపేటకు వస్తే పాత విషయాలు గుర్తుకు వస్తాయి. గండిపేట తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంగా ఉండేది. ఒకప్పుడు రాజకీయ నాయకులకు శిక్షణ ఇచ్చే కేంద్రంగా గండిపేట ఉండేది.. ఇప్పుడు విద్యార్థులకు శిక్షణ ఇస్తోంది. గండిపేటలో భావితరాల కోసం మిగతా .. 2లో..



## ఆ మోసాల బారిన పడొద్దు..

### 'హెచ్1-బీ' వీసాలపై ఎంబసీ అడ్వైజరీ




**విశ్వం వాయిస్ న్యూస్ :** వీసా దరఖాస్తుదారులకు భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం హెచ్చరికలు జారీ చేసింది. అమెరికా ఆంక్షల నేపథ్యంలో హెచ్-1బీ వీసా ప్రాసెసింగ్, రెన్యువల్స్ ఆలస్యమవుతుండటంపై యూఎస్ ఎంబసీ స్పందించింది. ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకొని కొందరు నకిలీ ఏజెంట్లు మోసాలకు పాల్పడుతున్నారని పేర్కొంది. ఎలాంటి జాప్యాలకు తావు లేకుండా వీసా లభించేలా చూస్తామంటూ ఆ నకిలీ ఏజెంట్లు దరఖాస్తుదారుల్ని సంప్రదిస్తున్నారని అప్రమత్తం చేసింది. అలాంటి హామీలను నమ్మొద్దని, మిగతా .. 2లో..

### ఐదుగురు ఐఏఎస్ అధికారులకు

## ప్రభుత్వ కార్యదర్శులుగా పదోన్నతి

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** 2010 బ్యాచ్‌కు చెందిన ఐదుగురు ఐఏఎస్ అధికారులను సూపర్ టైమ్ స్కేల్ (పే మ్యాట్రిక్స్ లెవల్-14)కు, క్యాడర్‌కు సమానంగా, 2026 జనవరి 1 నుండి అమలులోకి వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. ప్రభుత్వ కార్యదర్శులు గా పదోన్నతి పొందిన అధికారులలో చదలవాడ నాగరాణి, డాక్టర్ నారాయణ భరత్ గుప్తా, అమ్రపాలి కటా, జె.నివాస్, గంధం చంద్రుడు ఉన్నారు. పదోన్నతుల అనంతరం డాక్టర్ నారాయణ భరత్ గుప్తాను అదే పదవిలో కొనసాగిస్తూ కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్, ఆర్‌యూఎస్‌ఏ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా కొనసాగిస్తున్నారు. అమ్రపాలి కటా ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వైస్ చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా కొనసాగనున్నారు. గంధం చంద్రుడిని కార్మిక శాఖ కమిషనర్‌గా నియమిస్తూ, పూర్తి అదనపు మిగతా .. 2లో..

## రప్పా రప్పా అని గీత దాటితే కటకటాలే..

### ప్రపంచంలో ఎక్కడైనా పుట్టినరోజు కేకులను వేటకొడవళ్లు, తల్వార్లతో కట్ చేస్తారా..?

### వైసీపీ సైకో మూక వికృత చేష్టలు చూస్తుంటే మానవత్వం ఉందా లేదా అనిపిస్తోంది : హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజకీయ ముసుగులో వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు ప్రదర్శిస్తున్న ఉన్మాదపు చర్యలపై రాష్ట్ర హోం మంత్రి అనిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పుట్టినరోజు వేడుకల పేరుతో సమాజానికి హానికరమైన సంప్రదాయాలను ప్రోత్సహించడం గర్హనీయమని ఆమె పేర్కొన్నారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. సాధారణంగా పుట్టినరోజు అంటే అన్నదానం చేయడం, రోగులకు పళ్ళు, రొట్టెలు పంచడం, రక్తదానం చేయడం లేదా గుడిలో పూజలు నిర్వహించడం వంటి సేవా కార్యక్రమాలు చేస్తారు. కానీ వైఎస్‌ఆర్‌సిపి నాయకులు దీనికి భిన్నంగా రౌడీయిజానికి బలాన్ని ఇచ్చేలా ప్రవర్తిస్తున్నారు. కేక్ కట్ చేయడానికి చిన్న ప్లాస్టిక్ కత్తి వాడటం మన సంప్రదాయం. కానీ వైఎస్‌ఆర్‌సిపి శ్రేణులు కొడవళ్ళు, వేటకొడవళ్ళు, పెద్ద పెద్ద కత్తులతో కేక్ కట్ చేస్తూ భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. ఇది ఒక సైకోతత్వానికి మిగతా .. 2లో..

### కెనడాలో భారత విద్యార్థిపై కాల్పులు..

#### అక్కడికక్కడే మృతి



**టొరంటో, విశ్వం వాయిస్ న్యూస్ :** కెనడాలో భారత విద్యార్థిని కొందరు దుండగులు కాల్చి చంపారు. టొరంటో విశ్వవిద్యాలయంలో చదువుతున్న శివాంక్ అవస్థి (20)పై కాల్పులు జరపడంతో మిగతా .. 2లో..

### లింక్ డాక్యుమెంట్లు లేకుండానే

## అమరావతి రైతులకు రుణాలు : పెమ్మసాని



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు 30 ఏళ్లపాటు లింక్ డాక్యుమెంట్‌లు అడగకుండా రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు అంగీకరించారని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. రిటర్నబుల్ ప్లాట్లకు సంబంధించి సీఆర్‌డీఏ ఇచ్చే డాక్యుమెంట్ ఆధారంగానే రుణాలు ఇచ్చేందుకు సమ్మతించారని పేర్కొన్నారు. రాజధాని రైతుల సమస్యలపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ సభ్యులైన పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే తాడికొండ శ్రవణ్‌కుమార్.. సీఆర్‌డీఏ కార్యాలయంలో సమావేశమై దాదాపు 3 గంటల పాటు వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన పెమ్మసాని.. భేటీలో చర్చించిన విషయాలను మీడియాకు వెల్లడించారు. భూ వివాదాలకు సంబంధించిన అంశాలను త్వరలోనే ఓ కొలిక్కి తీసుకొస్తామన్నారు. రాజధాని నిర్మాణ పనుల్లో అమరావతి ప్రాంతానికి చెందిన దాదాపు 10వేల మందికి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జరీబు భూముల సమస్యపై సర్వే పూర్తి చేశామని, కమిటీ నివేదిక ఆధారంగా జరీబు మిగతా .. 2లో..

## వైకుంఠ ద్వార దర్శనాల్లో పదిరోజులూ పవిత్రమైనవే..

### మొదటిసారి 7.7 లక్షల మంది భక్తులకు ఏర్పాట్లు

### టోకెన్లు ఉన్నవారు సమయానికి వస్తే రెండు గంటల్లోనే దర్శనం

### ముందే వస్తే నిరీక్షించాల్సిందే : ఈవో అనిల్‌కుమార్ సింఘాల్



**తిరుమల, విశ్వం వాయిస్ న్యూస్ :** 'తిరుమల శ్రీవారి ఆలయంలో ఈనెల 30 నుంచి జనవరి 8వ తేదీ వరకు జరగనున్న వైకుంఠద్వార దర్శనాలకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశాం. వేదపండితులు, పురాణాల ప్రస్తావన మేరకు ఈ పదిరోజులూ పవిత్రమైనవే. వాటిలో ఏరోజు స్వామివారిని దర్శించుకున్నా ఒకే రకమైన ప్రతిఫలం లభిస్తుంది' అని తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ తెలిపారు. వైకుంఠ ద్వార దర్శనాలపై శుక్రవారం ఈవో మాట్లాడారు.

**మూడు ప్రవేశ మార్గాలు సిద్ధం**

వైకుంఠ ద్వార దర్శనాల కోసం మొదటిసారి మిగతా .. 2లో..

### ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచా..

## ఉప ఎన్నిక వస్తే మళ్లీ విజయమే : దానం నాగేందర్



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజీనామా అంశం, ఉపఎన్నికల్లో పోటీ చేయడంపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హిమాయత్‌నగర్ డివిజన్ కార్యకర్తలతో ఆయన సమావేశమై మాట్లాడారు. రాజీనామా చేసి ఉపఎన్నికలకు వెళ్లేందుకు తనకు ధైర్యం ఉందని.. అది కార్యకర్తల ద్వారా వచ్చిందని చెప్పారు. కార్యకర్తల అండతోనే ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినట్లు చెప్పారు. ఉపఎన్నిక వస్తే మళ్లీ గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. సీఎం పదవికి గౌరవం ఇవ్వడం మరిచింది బీఆర్ఎస్ నేతలే అని విమర్శించారు. ముఖ్యమంత్రిని ఏకవచనంతో అగౌరవంగా మాట్లాడింది ఆ పార్టీ వాళ్లేనని మండిపడ్డారు. విమర్శలు చేస్తే.. ప్రతివిమర్శలూ ఎదుర్కోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

## మహిళలకు పని ప్రదేశాల్లో రక్షణ, భద్రత అవసరం




**గుంటూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** మహిళలకు పని ప్రదేశాల్లో రక్షణ, భద్రత అవసరమని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డా.రాయపాటి శైలజ అన్నారు. రాజకీయ పార్టీలు, వృత్తి పరమైన సంస్థలలో "పోష్ చట్టం" అమలు అవసరం అనే అంశంపై మహిళా కమిషన్ కార్యాలయంలో న్యాయవాదుల సౌజన్యంతో అభిప్రాయ వ్యక్తీకరణ జరిగింది. అనంతరం నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మహిళా కమిషన్ చైర్ పర్సన్ మాట్లాడుతూ సుప్రీమ్ కోర్టు పని ప్రదేశాల్లో మహిళల రక్షణ, భద్రతపై అనేక తీర్పులు వెలువరించిందన్నారు. చట్టం అమలులో ఇంకా పూర్తి స్థాయి శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని అన్నారు. పని ప్రదేశంలో రక్షణ లేదనే భావన ఇప్పటికీ ఉందని, ఇది రాజకీయ పార్టీలలోనూ, బార్ అసోసియేషన్ లలోను, విద్యా సంస్థలు తదితర అన్ని ప్రదేశాల్లో అమలు జరగాలని చర్చించడం మిగతా .. 2లో..

## (మొదటిపేజీ తరువాయి)

## ఇకపై మహిళల పట్ల చులకనగా మాట్లాడబోను : శివాజీ

చేపట్టాలని నిర్ణయించి ఆయనకు నోటీసులు పంపింది. 27న వ్యక్తిగతంగా కమిషన్ ఎదుట విచారణకు హాజరు కావాలని ఆయన్ను ఆదేశించింది. ఈక్రమంలో శివాజీ నేడు కమిషన్ కార్యాలయానికి వెళ్లారు. ఇకపై మహిళల విషయంలో జాగ్రత్తగా మాట్లాడాలని ఆయనకు మహిళా కమిషన్ సూచించింది.

## దిల్లీలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం ప్రారంభం

తొలి వర్ధంతి సందర్భంగా సీడబ్ల్యూసీ సభ్యులు నివాళులర్పించారు. ఇటీవల మృతి చెందిన సీనియర్ నేతలు శివరాజ్ పాటిల్, శ్రీ ప్రకాశ్ జైస్వాల్‌లకు సంతాపం తెలిపారు. ఇక, ఇటీవల బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలైన తర్వాత జరుగుతున్న తొలి సీడబ్ల్యూసీ సమావేశం ఇది. జీ రామ్ జీ చట్టానికి వ్యతిరేకంగా ప్రజల మద్దతును సమీకరించేందుకు సిద్ధమైనట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. దీనికి సంబంధించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త నిరసనలకు సంబంధించిన ప్రణాళికను ఖరారు చేసే అవకాశం ఉందని వెల్లడించాయి. సోనియా, రాహుల్‌పై మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న నేషనల్ హెరాల్డ్ కేసు గురించి, పర్యావరణ పరిరక్షణపై ప్రభుత్వం అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలపైనా చర్చించే అవకాశం ఉంది. కాగా.. ఇటీవల బంగ్లాదేశ్‌లో హిందువులకు వ్యతిరేకంగా జరుగుతున్న దాడుల గురించి ఈ చర్చల్లో ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**పార్టీ నేతల నిరసనలు..**

ఇక, ఓవైపు సమావేశం జరుగుతుండగా.. పార్టీకి చెందిన కొందరు కార్యకర్తలు బయట నిరసనలు చేపట్టారు. కర్ణాటక ముఖ్యమంత్రి పదవిని తమ నాయకుడికి కట్టబెట్టాలంటూ రాష్ట్ర హోం మంత్రి జి.పరమేశ్వరన్ మద్దతుదారులు డిమాండు చేస్తున్నారు. బ్యానర్లు పట్టుకొని.. తమ డిమాండ్లను పరిగణనలోకి తీసుకోవాలని పార్టీ అధిష్ఠానాన్ని కోరుతున్నారు.

## ఆ మోసాల బారిన పడొద్దు..

దానివల్ల ఆర్థికంగా నష్టం, ప్రయాణ ప్రణాళికల్లో ఇబ్బందులు తలెత్తవచ్చని ఎక్స్ వేదికగా అడ్వైజరీ జారీ చేసింది. వీసా అపాయింట్‌మెంట్లు అధికారిక వెబ్‌సైట్ల ద్వారానే షెడ్యూల్ అవుతాయని స్పష్టం చేసింది. ఈ ప్రక్రియ ద్వారా కాకుండా ఇతర మార్గాల్లో ఎవరైనా వీసా ఇప్పిస్తామంటే అది మోసం కిందికే వస్తుందని హెచ్చరించింది. అధికారిక ప్రక్రియలో భాగంగా పేర్కొన్న ఫీజు కంటే ఎక్కువ మొత్తం చెల్లించాల్సిన అవసరం లేదని సూచించింది. అమెరికా తీసుకొచ్చిన కొత్త సోషల్ మీడియా వెట్టింగ్ పాలసీ కారణంగా భారత హెచ్-1బీ దరఖాస్తుదారులు ఇబ్బంది పడుతోన్న సంగతి తెలిసిందే. దాని కారణంగా కొన్ని నెలల పాటు వీసా ఇంటర్వ్యూలు వాయిదా పడ్డాయి. ఈ వ్యవహారంపై మన దేశం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ అంశంపై అమెరికా వర్గాలతో చర్చిస్తున్నట్లు విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించిన సంగతి తెలిసిందే.

## ప్రభుత్వ కార్యదర్శులుగా పదోన్నతి

బాధ్యతలు నిర్వహిస్తున్న ఎం.వి. శేషగిరి బాబును రిలీవ్ చేశారు. చదలవాడ నాగరాణి పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్‌గా అదే పదవిలో కొనసాగనున్నారు. అవసరమైన చోట్ల పోస్టుల సృష్టి, అప్‌గ్రేడేషన్, క్యాడర్ సమానత్వానికి సంబంధించిన ఉత్తర్వులు వేరుగా జారీ చేస్తామని ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ పేర్కొన్నారు.

## రప్పా రప్పా అని గీత దాటితే కటకటాలే..

పరాకాష్ట. కేవలం కత్తుల ప్రదర్శనతో ఆగకుండా, ఆ కత్తులతోనే మూగజీవాలను బలి ఇచ్చి, ఆ రక్తాన్ని తమ నాయకుడి ఫ్లెక్సీలకు అభిషేకం చేయడం అత్యంత అమానుషం. ఇలాంటి హింసాత్మక చర్యలు సమాజానికి ఏం సందేశాన్ని ఇస్తున్నాయని ప్రశ్నించారు. "రప్పా రప్పామని నరుకుతాం.. 2029లో ఇదే రిపీట్ అవుతుంది" అంటూ నినాదాలు చేయడం వారి నేరపూరిత ఆలోచనలకు అద్దం పడుతోంది. అధికారం కోల్పోయినా ఇంకా ప్రజలను భయభ్రాంతులకు గురిచేయాలని చూడటం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. రాష్ట్ర అభివృద్ధికి ఆటంకం కలిగించడానికి, ప్రజల్లో అలజడి సృష్టించడానికి ఎంతటి నేరానికైనా వీరు వెనకాడటం లేదని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. "ఇంట్లో పిల్లల లేదా పెద్దల పుట్టినరోజులు మనందరం ఎంతో పవిత్రంగా, ప్రేమగా జరుపుకుంటాం. కానీ వైఎస్ఆర్సీపి నాయకులు గంగమ్మ జాతరలో పొట్టేలును కోసినట్లుగా వీధుల్లో కత్తులు తిప్పుతూ రౌడీయిజం చేయడం దారుణం. ఇలాంటి ఉన్మాద చర్యలను ప్రభుత్వం సహించదని హెచ్చరించారు. మాజీ మంత్రులు, సీనియర్ నాయకుల సమక్షంలోనే వైఎస్ఆర్సీపి కార్యకర్తలు వీధి రౌడీల్లా ప్రవర్తిస్తూ, సమాజంలో భయోత్పాతాన్ని సృష్టిస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ ముసుగులో సాగుతున్న ఈ "ఫ్యాక్షన్ సంస్కృతి" రాష్ట్ర భవిష్యత్తుకు ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. వేడుకల పేరుతో ఇష్టానుసారంగా టపాసులు కాల్చుతుంటే, ఇబ్బంది కలిగి పక్కకు వెళ్లమని కోరిన ఒక గర్భిణీ స్త్రీని కడుపుపై కాలితో తన్నడం వారి ఉన్మాదానికి పరాకాష్ట. గర్భిణీలకు గౌరవం ఇచ్చే మన సంస్కృతిని మంటగలిపి, పసికందు ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి సైకోలపై కఠిన చర్యలు తప్పవు. కళ్యాణదుర్గం, ఉరవకొండ, సింగనమల, రాప్తాడు, కుప్పం వంటి 10కి పైగా నియోజకవర్గాల్లో ఒకే రోజు, ఒకే తరహాలో జంతు బలులు, రక్తాభిషేకాలు జరిగాయంటే.. ఇది జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జరిగిన వ్యవస్థీకృత నేరమేనని స్పష్టమవుతోంది. మాజీ మంత్రులు పక్కనే ఉండి ప్రోత్సహిస్తుంటే, కార్యకర్తలు మేకల తలలు నరికి సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. "2029లో ఇలాగే నరుకుతాం" అని బహిరంగంగా ఫ్లెక్సీలు కట్టడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. గర్భిణీపై దాడి చేసిన వ్యక్తిని కాపాడటానికి, అతను జనసేన కార్యకర్త అని వైఎస్ఆర్సీపి నేతలు అబద్ధాలు ప్రచారం చేయడం సిగ్గుచేటు. జగన్ పుట్టినరోజు వేడుకల్లో జనసేన వారు టపాసులు ఎందుకు కాలుస్తారో ఆ మాత్రం ఇంగితం లేదా అని ప్రశ్నించారు. గతంలో చంద్రబాబు నాయుడు గారు ఫ్యాక్షనిజాన్ని, మత విద్వేషాలను ఉక్కుపాదంతో అణిచివేసి రాష్ట్రాన్ని ప్రశాంతంగా ఉంచారు. కానీ నేడు వైఎస్ఆర్సీపి రాజకీయ ముసుగులో కొత్త తరహా రౌడీయిజాన్ని పురికొల్పుతూ, రాష్ట్ర అభివృద్ధికి ఆటంకం కలిగిస్తోంది. క్రోనలాజికల్ డేటా ప్రకారం చూస్తే, ఇటీవల జరిగిన హింసాత్మక ఘటనల్లో 18 ఏళ్ల లోపు పిల్లలు కూడా కత్తులు పట్టుకుని రోడ్ల మీదకు వస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు గంజాయితో యువతను పాడుచేసిన జగన్, ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండి వారిని నేరస్థులుగా మారుస్తున్నారు. మీ పిల్లలను ఏ పార్టీ వెనుక పంపిస్తున్నారో ఆలోచించుకోవాలి. ఆస్తి కోసం సొంత తల్లిని, చెల్లిని కోర్టులకు ఈడ్చిన వ్యక్తి, రేపు మీ పిల్లలు కేసుల్లో ఇరుక్కుంటే రక్షిస్తాడని అనుకోవడం భ్రమ. అరాచక శక్తుల వెనుక పంపి పిల్లల జీవితాలను నాశనం చేసుకోవద్దని తల్లిదండ్రులను కోరారు. డాక్టర్ సుధాకర్ వేధింపులు, ఎమ్మెల్సీ అనంతబాబు ద్వారా డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య (డోర్ డెలివరీ), చెల్లిని ఏడిపించారని ప్రశ్నించిన అమర్నాథ్ గౌడ్ అనే బాలుడిని పెట్రోల్ పోసి తగలబెట్టిన ఘటనలు మర్చిపోలేం. అధికారంలో ఉన్నా లేకపోయినా హింసను ప్రేరేపించడమే వైఎస్ఆర్సీపి నైజం. 11 సీట్లకు పరిమితం చేసినా ప్రజల తీర్పులో మార్పు రాలేదని, ఇంకా ఉన్మాదాన్ని ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. "నాయకుడిగా పక్కన పెట్టు.. కనీసం మనిషిగా ఇలాంటి హింసను ఎలా సమర్థిస్తావు?" అని జగన్‌ను ప్రశ్నించారు. రాష్ట్రంలో వైద్య విద్యను పేదలకు చేరువ చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు గారు మెడికల్ కాలేజీలను నిర్మిస్తుంటే, టెండర్లు వేసే వారిని అరెస్ట్ చేస్తానంటూ జగన్ బెదిరించడం ఆయన వినాశకర ఆలోచనలకు నిదర్శనం. గతంలో లాగే మళ్లీ భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి తన మనుషులను పంపి ఎన్ని భయభ్రాంతులకు గురిచేయాలని చూసినా, వారిని ఎలా అరికట్టాలో మాకు తెలుసు. ఇక్కడ అధికారంలో ఉన్నది చంద్రబాబు నాయుడు గారు, శాంతిభద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు. రోడ్ల మీద కత్తులు, కొడవళ్లు పట్టుకుని "రప్పా రప్పా నరుకుతాం" అని తిరిగే ఉన్మాదులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టం. ఫ్లెక్సీలపై రక్తాభిషేకాలు చేసిన ప్రతి ఒక్కరి జాతకం మా దగ్గర ఉంది. గతంలో లాగా ముసుగులేసి దాచడం కాదు.. ప్రతి నేరస్థుడిని రోడ్డు మీద నిలబెట్టి ప్రజలకు చూపిస్తాం. రౌడీయిజం చేస్తామంటే మా డిపార్ట్మెంట్ సిద్ధంగా ఉంది. ఇప్పటికే రౌడీ షీటర్లను రోడ్ల మీద నడిపిస్తున్నాం. పరిస్థితి విషమిస్తే, అరాచక శక్తులను రాష్ట్ర బహిష్కరణ చేయడానికి కూడా వెనుకాడం. ముఖ్యమంత్రి ఆదేశాలు చాలా స్పష్టంగా ఉన్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక క్రైమ్ రేట్ 4% తగ్గింది. శాంతిభద్రతలు బాగున్నాయి కాబట్టే గూగుల్ వంటి డేటా సెంటర్లు, భారీ పరిశ్రమలు, పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయి. ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేకే జగన్ తన రౌడీ మూకలతో అలజడి సృష్టించాలని చూస్తున్నారు. బాబాయి హత్యను అడ్డం పెట్టుకుని అధికారంలోకి వచ్చి, ఎంతోమంది ప్రాణాలను తీసి, అవినీతికి పాల్పడిన చరిత్ర జగన్ ది. 11 సీట్లకు పరిమితమైనా ఇంకా బుద్ధి రాకుండా యువతను సైకోలుగా మారుస్తున్నారు. మీ బిడ్డలకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని మేము 'స్కిల్ డెవలప్మెంట్' సెంటర్లు పెడుతుంటే, జగన్ వారి చేతికి కత్తులు ఇస్తున్నారు. కత్తులు పట్టుకునే నాయకుడి వెనుక మీ పిల్లలను పంపి వారి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు. భరోసా ఇచ్చే నాయకుడిని ఎంచుకోండి. 17, 18 ఏళ్ల వయసున్న పిల్లలు ఇంటర్, డిగ్రీ చదువుకుంటూ రేపు పొద్దున తమను చూసుకుంటారని తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుంటారు. అటువంటి బిడ్డల చేతికి కత్తులు ఇచ్చి, రక్తాభిషేకాలు చేయించి వారిని జైలు పాలు చేసిన జగన్మోహన్ రెడ్డి ఆ కుటుంబాలకు ఏం సమాధానం చెప్తారు? అని ప్రశ్నించారు. కార్యకర్తలు తప్పు చేస్తే సరిదిద్దాల్సింది పోయి, "రప్పా రప్పా నరుకుతామంటే తప్పేంటి?" అని ఆ పార్టీ అగ్రనేతలే మాట్లాడటం వారి ఉన్మాదానికి నిదర్శనం. మా నాయకుడు చంద్రబాబు నాయుడు గారు ఎప్పుడూ మాటలో సంస్కారం ఉండాలని, మనం మాట్లాడే మాట కోట్లాది మందికి ఆదర్శంగా ఉండాలని మాకు నేర్పిస్తారు. బహిరంగంగా కత్తులు పట్టుకుని తిరగడం 'ఆర్మ్స్ యాక్ట్' కింద నేరం. ఇలాంటి ఉన్మాద చర్యలకు పాల్పడిన వారిపై చట్టం తన పని తాను చేసుకుపోతుంది. చట్టం ముందు ఎవరూ అతీతులు కాదు, నేరస్థులు మాత్రమే. అనకాపల్లి జిల్లాలో రౌడీ షీటర్లపై పీడీ యాక్ట్ నమోదు చేయడంపై స్పందిస్తూ.. పోలీసులు పూర్తి ఆధారాలతో, చట్టపరమైన నిబంధనల ప్రకారమే చర్యలు తీసుకుంటున్నారని స్పష్టం చేశారు. 19 కేసులు ఉన్నా కూడా బుద్ధి మారని వారిపై పీడీ యాక్ట్ ప్రయోగించడం తప్పేమీ కాదని, కోర్టులు కూడా దీనిని గమనిస్తాయని పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు గారు ఫ్యాక్షనిజాన్ని అణిచివేసే క్రమంలో సొంత పార్టీ వారైనా సరే తప్పు చేస్తే కేసులు పెట్టిన చరిత్ర ఉంది. లా అండ్ ఆర్డర్ విషయంలో ఎవరూ చట్టానికి అతీతులు కారు. రౌడీయిజం చేస్తూ, కత్తులతో రోడ్ల మీద తిరుగుతామంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. అవసరమైతే అటువంటి వారిని రాష్ట్ర బహిష్కరణ చేయడానికి కూడా వెనకాడం. యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా ఉద్యోగాలు ఇవ్వడం మా ఉద్దేశం అయితే, వారిని జైలు పాలు చేయడం వైఎస్ఆర్సీపి ఉద్దేశం. ఇలాంటి కత్తులు పట్టించే నాయకుల వెనుక వెళ్లి మీ జీవితాలను నాశనం చేసుకోవద్దని" అని యువతకు, తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర అభివృద్ధికి, సంక్షేమానికి ఆటంకం కలిగించేలా ఎవరు ప్రవర్తించినా సహించేది లేదు. అది వైఎస్ఆర్సీపి అయినా, టిడిపి అయినా, జనసేన లేదా బిజెపి అయినా.. ఎవరైనా సరే రోడ్ల మీద ఉన్మాదుల్లా ప్రవర్తిస్తే చట్టం తన పని తాను చేసుకుపోతుంది. లా అండ్ ఆర్డర్ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు. ఈ ఒకటిన్నర ఏళ్లలో లక్షల కోట్ల పెట్టుబడులు, వేల ఉద్యోగాలు రాష్ట్రానికి వస్తున్నాయి. గూగుల్ వంటి డేటా సెంటర్లు, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు అవుతున్నాయి. ప్రజల్లో భద్రతా భావం పెరిగింది. ఈ నమ్మకాన్ని దెబ్బతీసి, రాష్ట్ర ఉనికిని ప్రమాదంలో నెట్టడానికే జగన్మోహన్ రెడ్డి తన రౌడీ మూకలతో అలజడి సృష్టిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 11,12 నియోజకవర్గాల్లో ఒకే రోజు, ఒకే పద్ధతిలో జంతుబలులు, కత్తులతో ప్రదర్శనలు జరిగాయంటే.. ఇది యాదృచ్ఛికం కాదు, ముందస్తుగా పన్నిన కుట్ర అని స్పష్టమవుతోంది. రోడ్ల మీద మూగజీవాలను నరుకుతూ వీడియోలు తీయడం ఆ పార్టీ సైకో తత్వానికి నిదర్శనం. జగన్మోహన్ రెడ్డి చిన్న పిల్లల చేతికి కత్తులు ఇచ్చి జైలు పాలు చేస్తున్నారు. రేపు ఆ పిల్లలకు ఉద్యోగాలు రావు, భవిష్యత్తు శూన్యమవుతుంది. దీనికి విరుద్ధంగా మా నాయకుడు లోకేష్ బాబు గారి విజ్ఞతను గమనించండి. ఎక్కడైనా చిన్న పిల్లలు పార్టీ జెండా పట్టుకున్నా, పార్టీ టీషర్టులు వేసుకున్నా.. "రేయ్! నీకు చదువుకునే వయసు, రాజకీయాలు ఎందుకు?" అని జెండా పక్కన పెట్టించి చదువుకోమని పంపించే సంస్కృతి మాది. ఏ నాయకుడు మన బిడ్డల భవిష్యత్తు కోరుకుంటున్నాడు, ఏ నాయకుడు వారిని నేరస్థులుగా మారుస్తున్నాడు అన్నది తల్లిదండ్రులు ఆలోచించాలి. ఇటువంటి ఉన్మాద రాజకీయ పార్టీలకు మద్దతు ఇవ్వడం అంటే మన బిడ్డల భవిష్యత్తును మనమే నాశనం చేసుకోవడమే. "రాజకీయ పార్టీ నాయకుడిగా కాకుండా, ఒక బాధ్యత గల పౌరురాలిగా చెబుతున్నాను.. ఇలాంటి సైకోయిజాన్ని ప్రజలు గ్రహించాలి. చట్టాన్ని అతిక్రమించే ఎవరినైనా సరే కటకటాల వెనక్కి నెట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

## కెనడాలో భారత విద్యార్థిపై కాల్పులు..

అతడు ప్రాణాలు కోల్పోయాడు. మంగళవారం మధ్యాహ్నం శివాంక్ హత్య జరిగిందని, నిందితులు పరారీలో ఉన్నారని పోలీసులు చెప్పారు. 'టొరంటో విశ్వవిద్యాలయంలో చదువుతున్న శివాంక్ అవస్థిపై హైల్యాండ్ క్రీక్ ట్రెయిల్ వద్ద కొందరు దుండగులు కాల్పులు జరిపారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నాం. అప్పటికే బాధితుడు ప్రాణాలు కోల్పోయాడు. నిందితులు పరారయ్యారు' అని తెలిపారు. కళాశాల ప్రాంగణాన్ని తాత్కాలికంగా మూసివేసినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై టొరంటోలోని భారత రాయబార కార్యాలయం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. బాధితుడి కుటుంబానికి అండగా ఉంటామని 'ఎక్స్'లో పేర్కొంది. ఇది ఈ ఏడాది టొరంటోలో జరిగిన 41వ హత్య అని పోలీసులు తెలిపారు.

## అమరావతి రైతులకు రుణాలు : పెమ్మసాని

రైతులకు న్యాయం చేస్తామన్నారు. లంక భూముల రిజిస్ట్రేషన్‌కు 277 మంది నమోదు చేసుకోవాల్సి ఉందని, వారంతా త్వరగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అసైన్డ్ భూముల న్యాయ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

## వైకుంఠ ద్వార దర్శనాల్లో పదిరోజులూ పవిత్రమైనవే..

ఈ-డిప్ విధానం అందుబాటులోకి తెచ్చాం. మొదటి మూడు రోజులకుగాను దేశవ్యాప్తంగా 1,89,000 మందికి పూర్తి పారదర్శక విధానంలో టోకెన్లు జారీచేశాం. టోకెన్లు పొందినవారు నిర్దేశిత సమయంలోపు తిరుమలకు చేరుకుంటే రెండు గంటల్లోనే శ్రీవారి దర్శనం చేయిస్తాం. ఈ మేరకు మూడు ప్రవేశమార్గాలు సిద్ధం చేశాం. కేటాయించిన సమయానికి వచ్చే భక్తులను క్యూలైన్‌కు దగ్గరగా ఉన్న ప్రవేశమార్గంలో పంపుతాం. సమయాని కంటే ముందుగా వచ్చేవారిని మరో రెండు ప్రవేశమార్గాల గుండా క్యూలైన్‌లోకి తీసుకుని వారికి కేటాయించిన సమయంలోనే దర్శనానికి పంపే ఏర్పాట్లు చేస్తున్నాం. ఏకాదశికి ముందు 29వ తేదీన పరిమిత సంఖ్యలో టికెట్లు జారీచేసి వారికి అదేరోజు దర్శనాలు ముగిసేలా చూస్తాం.

**ప్రతి రెండు గంటలకు రద్దీ సమాచారం**

జనవరి 2 నుంచి 8వ తేదీ వరకు రోజుకు 15000 చొప్పున ప్రత్యేక ప్రవేశదర్శన టికెట్లు, 1500 శ్రీవాణి టికెట్లు జారీచేశాం. మరో 3,60,000 మంది సర్వదర్శనానికి ఏర్పాట్లు పూర్తిచేశాం. ప్రతి రెండు గంటలకు ఒకసారి రద్దీపై ఏఐ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రం ద్వారా కచ్చితమైన సమాచారం వెల్లడిస్తాం. దీంతో సర్వదర్శన భక్తులు రద్దీ తక్కువ ఉన్న సమయంలో శ్రీవారిని దర్శించుకునేందుకు రావొచ్చు. వృద్ధులు, చిన్నపిల్లలు ఉన్న కుటుంబ సభ్యులు ఇబ్బందిపడకుండా ఉంటారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో కలిపి 7,70,000 మందికి పదిరోజుల్లో దర్శనం కల్పించనున్నాం. గత మూడేళ్లూ దాదాపు 6,60,000 మంది శ్రీవారిని దర్శించుకున్నారు. 182 గంటల్లో 164 గంటలు సామాన్యభక్తులకే కేటాయించగా మిగిలిన సమయం మాత్రమే వీఐపీలు, వీవీఐపీలకు కేటాయించాం. ఈ పదిరోజుల్లో ప్రివిలేజ్ దర్శనాలు, బ్రేక్ దర్శనాలను పూర్తిగా రద్దుచేశాం. నేరుగా వచ్చే ప్రముఖులకే దర్శనం ఉంటుంది.

**16 రకాల వంటకాలు**

మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ కేంద్రంలో ఉదయం 8 నుంచి రాత్రి 12 గంటల వరకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు అందిస్తాం. దాదాపు 16 రకాల అన్నప్రసాదాలు, పానీయాలు సిద్ధం చేస్తున్నాం. వసతికి ముందస్తు ఏర్పాట్లు పూర్తిచేశాం. తిరుమలలో భద్రత నిమిత్తం పోలీసు విభాగం నుంచి 2400, తితిదే విజిలెన్స్ నుంచి 1100 మందిని నియమించాం. దర్శన ఏర్పాట్లపై ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృతంగా తెలియజేయనున్నాం. తితిదేకు అనుబంధంగా ఉన్న ఆరు లక్షల మంది శ్రీవారి సేవకుల సాయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తాం' అని ఈవో పేర్కొన్నారు.

## మహిళలకు పని ప్రదేశాల్లో రక్షణ, భద్రత అవసరం

జరిగిందన్నారు. ఈ మేరకు ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని చెప్పారు. అసంఘటిత రంగంలో పరిస్థితులు కూడా అంచనా వేయవచ్చన్నారు. చట్టాలను ఒక్కొక్కరు ఒక్కో విధంగా విశ్లేషణ చేయడం జరుగుతుందన్నారు. లైంగిక వేధింపులు పెరుగుతున్నాయని, అయినా కేసులు తక్కువ నమోదు అవుతున్నాయని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు, బార్ అసోసియేషన్ లు కూడా వర్క్ ప్లేస్ గా వస్తుందని చెప్పారు. లైంగిక వేధింపులు పెరగటం, మహిళల రక్షణ, భద్రత అంశాలపై ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలలో పోష్ చట్టం అమలుపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు. విద్యా సంస్థలలో గుడ్ టచ్ - బ్యాడ్ టచ్, విద్యార్థుల ఆత్మహత్యలు వంటి వాటి పట్ల ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళమని, విద్యా సంస్కరణలను ప్రభుత్వం చేపట్టి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో బాగా జరుగుతుందని అన్నారు. చిన్నతనం నుండే సరైన ఆలోచన కల్పించడం వలన లైంగిక వేధింపులు వంటి సమస్యలు ఉత్పన్నం కావని అభిప్రాయపడ్డారు. సామాజిక కళంకం కలుగుతుందనే ఆలోచనతో బయటకు చెప్పకుండా ఉండటం కూడా జరుగుతుందని చెప్పారు. కుటుంబాల్లో ఆలోచన విధానం మరాలన్నారు. సీనియర్ న్యాయవాది రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ లైంగిక వేధింపుల నివారణకు సుప్రీం కోర్టు కొన్ని మార్గదర్శకాలు ఇచ్చిందన్నారు. మహిళా చట్టాలు దుర్వినియోగం అవుతున్నాయనే నెపంతో ఆ చట్టాలను నిర్వీర్యం చేయకూడదన్నారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా చట్టాలను మార్పు చేసి అమలు చేయాలని అన్నారు. పని ప్రదేశం నిర్వచనం విస్తృతం చేయాలన్నారు. రాజకీయ పార్టీలు, క్యాంటీన్, బార్ అసోసియేషన్ లు, డిజిటల్ ప్లాట్ ఫామ్ లు తదితర అన్ని ప్రదేశాలు పని ప్రదేశంగా ఉంటుందని చెప్పారు. రాజకీయ పార్టీలు, బార్ అసోసియేషన్ లు ప్రజల కంటే దూర దృష్టి కలిగి ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. కొన్ని రాజకీయ పార్టీలు ఇప్పటికే పాటిస్తున్నాయని పేర్కొన్నారు. 20 శాతం మహిళలు న్యాయ వ్యవస్థ లో ఉన్నారని, క్రింద స్థాయి కోర్టులలో 50 శాతం వరకు ఉన్నారని తెలిపారు. పని ప్రదేశంలో మహిళలకు రక్షణపై విశ్వాసం కలిగించాలన్నారు. "చదువుకున్న వారమే, విజ్ఞాన వంతులమే" అయినా ఎందుకు వేధింపులు జరుగుతున్నాయి - సమాజంలో మార్చాల్సిన అంశాలు చాలా ఉన్నాయన్నారు. పెద్ద స్థాయిలో ఉన్నవారికి కూడా వేధింపులు తప్పడం లేదని, మహిళల్లో ఉన్న పురుష ఆధిక్య ఆలోచనలు మారాలన్నారు. ఇతర న్యాయవాదుల తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ప్రతి ప్రదేశాన్ని పని ప్రదేశంగా గుర్తించాలని, ఎలక్ట్రానిక్ మీడియాలో ఎక్కువ ప్రసారం చేస్తే ఉపయుక్తంగా ఉంటుందని, చట్టాలు పూర్తి స్థాయిలో అమలు కావాలని, పాఠ్యాంశాల్లో భాగం చేయాలని, పని కోసం వెళ్ళే ప్రదేశం కూడా సురక్షితం కావాలని, తప్పు జరిగితే ఆధారాలు ఉండటం లేదని, ప్రత్యేక కోర్టులు ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది రాజేంద్ర ప్రసాద్ సిఫారసు చేసిన అంశాలతో కూడిన పత్రాన్ని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ కు అందజేశారు.

## నాడు రాజకీయ తరగతులు... నేడు విద్యా బుద్ధులు...

నాయకత్వాన్ని తయారు చేశాం. ఇప్పుడు విద్యార్థులు చదువుకుంటున్న తరగతుల్లోనే నాడు నాయకత్వ శిక్షణ శిబిరాలు నిర్వహించాం. ఫ్యాక్షన్ గొడవలు, రోడ్డు ప్రమాదాల్లో చనిపోయినవారి కుటుంబాల్లోని పిల్లలకు పెద్ద దిక్కుగా ఉండేలా ఎన్టీఆర్ విద్యా సంస్థలు ప్రారంభించాం. చిన్న మొక్కగా ప్రారంభించిన విద్యా సంస్థలను పెద్ద వృక్షంగా మార్చారు. ఎన్టీఆర్ ట్రస్టు, విద్యా సంస్థలను నారా భువనేశ్వరి సమర్థవంతంగా నడిపిస్తున్నారు. ఎన్టీఆర్ విద్యా సంస్థల్లో చదువుకున్న వారు గ్రూప్-1 పరీక్షల్లో నలుగురు పాస్ అయ్యారు, ముగ్గురు జూనియర్ సివిల్ జడ్జీలుగా ఎంపికయ్యారు. ఎన్టీఆర్ విద్యా సంస్థల్లో విద్యనభ్యసించిన వారికి దేశంలోని వివిధ ప్రముఖ విద్యా సంస్థల్లో 29 మందికి సీట్లు వచ్చాయి. 131 మంది విద్యార్థులతో విద్యా సంస్థను ప్రారంభించాం... ఇప్పుడు 1641 మంది చదువుతున్నారు. సంస్థ ఈ స్థాయికి ఎదగడానికి నారా భువనేశ్వరినే కారణం."అని ముఖ్యమంత్రి అన్నారు.

**చదువు ముఖ్యం... విలువలు మరింత ముఖ్యం**

"SSC 11 బ్యాచులు, CBSE 8 బ్యాచులు, ఇంటర్ 9 బ్యాచులు, డిగ్రీ 7 బ్యాచులు ఎన్టీఆర్ విద్యా సంస్థల నుంచి బయటకు వచ్చాయి. నల్సార్, ఎన్.ఎల్.యూ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో సీట్లు సాధించారు. సమాజంలో సమానత్వం కోసం పరితపించే వ్యక్తి ఎన్టీఆర్. ట్రస్ట్ పెట్టి పిల్లలకు చదువు చెప్పించే ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశమే. మన సంస్కృతి-సంప్రదాయాలను మరిచిపోవద్దు. ఆధునాతన విధానాల్ని అందిపుచ్చుకోవాలి... విలువలను కాపాడుకోవాలి. విద్యార్థులందరూ లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. ఆ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలి... టెక్నలాజీని అందిపుచ్చుకోవాలి. ఆన్ లైన్, ఆఫ్ లైన్ కోర్సులు అందుబాటులోకి వచ్చాయి. ఎడిషనల్ కోర్సులు చేయండి. నిరంతరం నేర్చుకునే అంశంపై ఫోకస్ పెట్టండి. విద్యతో పేదరికాన్ని జయించవచ్చు... అప్పుడు సంపద తనంతట వస్తుంది. ప్రాణత్యాగాలు చేసిన కార్యకర్తల కుటుంబాల పిల్లలకు ఈ విద్యా సంస్థల ద్వారా విద్యను అందిస్తున్నాం. దేశం మెచ్చే విధంగా విద్యా సంస్థలను రన్ చేయాలి. విద్యార్థులు చక్కగా చదువుకుని సమాజంలో గుర్తింపు దక్కించుకోవాలి... ఎన్టీఆర్ విద్యా సంస్థలకు విద్యార్థులే బ్రాండ్ అంబాసిడర్లు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఇప్పటి వరకు 10 లక్షల మందికి రక్తదానం చేశారు. 273 మంది తలసేమియా బాధిత చిన్నారులకు ఉచితంగా రక్త మార్పిడి చేశారు. సంజీవని క్లినిక్ ల ద్వారా 22 లక్షల మందికి ఆరోగ్య సేవలు అందించారు. ప్రకృతి విపత్తుల్లో బాధితులను ట్రస్ట్ ద్వారా ఆదుకుంటున్నారు. ట్రస్ట్ ద్వారా రక్షిత తాగునీటిని అందిస్తున్నారు."అని సీఎం అన్నారు.

**నేను టెక్నాలజీ గురించి చెబుతోంటే... భువనేశ్వరి టెక్నాలజీని వాడుతున్నారు**

"నన్ను చాలా మంది ఐఏఎస్ చేయమన్నారు. కానీ రాజకీయాల్లోకి రావాలని డిసైడ్ అయ్యాను. యూనివర్శిటీ నుంచే ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచాను. రెండేళ్లల్లో మంత్రిని అయ్యాను. ఆ తర్వాత సీఎం.. ఇప్పుడు నాలుగో సారి సీఎంగా విధులు నిర్వహిస్తున్నాను. నేను రాజకీయాల్లో బిజీగా అయ్యాక... హెరిటేజ్ బాధ్యతలు చూడమని నారా భువనేశ్వరిని కోరాను. అయిష్టంగా హెరిటేజ్ బాధ్యతలు తీసుకున్న నారా భువనేశ్వరి ఆ సంస్థను అదుతేంగా అభివృద్ధి చేశారు. పట్టుదలతో హెరిటేజ్ సంస్థను నడిపించారు. నేను ఇంకా పేపర్ చూసి స్పీచ్ ఇస్తున్నాను... భువనేశ్వరి ట్యాబ్ చూసి స్పీచ్ ఇస్తున్నారు. నేను టెక్నాలజీ గురించి మాట్లాడుతున్నాను... భువనేశ్వరి టెక్నాలజీని వినియోగిస్తున్నారు. ఎన్టీఆర్ మాదిరిగా భువనేశ్వరికి పట్టుదల ఉంది... మొండితనమూ ఉంది. భువనేశ్వరి ఏదైనా చేయాలని సంకల్పం తీసుకుంటే పట్టుదలతో చేస్తారు. భార్యగా, తల్లిగా, గృహిణిగా, ట్రస్టీగా, హెరిటెజ్ ఎండీగా భువనేశ్వరి చాలా విజయాలు సాధించారు. నేను సీఎంగా, పార్టీ అధ్యక్షునిగా పని చేస్తున్నాను... కానీ భువనేశ్వరి చాలా పాత్రలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. భువనేశ్వరి చేస్తున్న కృషికి లండన్ లో ఇన్సిటిట్యూట్ ఆఫ్ డైరెక్టర్ సంస్థ రెండు అవార్డులు ఇచ్చింది. వ్యక్తిగత అవార్డుతోపాటు... హెరిటెజ్ సంస్థను అదుతేంగా నడిపిస్తున్నందుకు గోల్డెన్ పీకాక్ అవార్డు ఇచ్చారు."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**ఎన్టీఆర్ స్ఫూర్తితో సేవలందిస్తున్నాం : భువనేశ్వరి**

ఎన్టీఆర్ విద్యా సంస్థల వార్షికోత్సవంలో పాల్గొన్న ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి మాట్లాడుతూ..."విద్యార్థుల ఆశలకు అనుగుణంగా వారి భవిష్యత్తును రూపుదిద్దుతున్నాం. మానవ సేవే మాధవ సేవ అని ఎన్టీఆర్ నమ్మారు.. దానికి అనుగుణంగానే ఎన్టీఆర్ ట్రస్ట్ పని చేస్తోంది. ఎన్టీఆర్ ట్రస్ట్ నుంచి హెల్త్ కేర్ సర్వీసులు, తలసేమియా సెంటర్, ఎన్టీఆర్ సంజీవని క్లినిక్కులు పని చేస్తున్నాయి. పేద, అనాథ పిల్లలకు ఉచిత విద్య అందిస్తున్నాం. సివిల్ సర్వీసెస్ అకాడెమీ ద్వారా యూపీఎస్సీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారికి శిక్షణ ఇప్పిస్తున్నాం. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు... ప్రకృతి వైపరీత్యాల వల్ల కష్టాల్లో ఉన్నప్పుడు వారిని అన్ని విధాలా ఆదుకుంటున్నాం. స్త్రీశక్తి ద్వారా పేద మహిళలకు ఉపాధి కల్పిస్తున్నాం. ఎన్టీఆర్ సుజల ద్వారా రక్షిత తాగునీటిని సరఫరా చేస్తున్నాం. పేదల జీవితాల్ని బాగుపరిచేలా, విద్యార్థులకు అండగా నిలిచేలా, కుటుంబాలను ఆదుకునేలా ఎన్టీఆర్ ట్రస్ట్ పని చేస్తోంది... ఇదే ఎన్టీఆర్ కు మేం ఇచ్చే నివాళి. ఎన్టీఆర్ విద్యా సంస్థల ద్వారా చదువుకున్న వారు వివిధ ప్రాధాన్యత రంగాల్లో రాణిస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే టీచర్లు ఎన్టీఆర్ విద్యా సంస్థల్లో ఉన్నారు. బాహ్య ప్రపంచంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొవాల్సి ఉంటుంది... దానికి ఇక్కడి నుంచే సంసిద్ధమవ్వండి. కోట్లాది మంది హృదయాలను ఎన్టీఆర్ గెలుచుకున్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో.. ఆయన చూపిన దారిలో ఎన్టీఆర్ విద్యా సంస్థలను, ఎన్టీఆర్ ట్రస్టును నడుపుతున్నాం."అని భువనేశ్వరి అన్నారు.

**స్ఫూర్తినిచ్చారు... కెరీర్ తీర్చిదిద్దారు...**

ఎన్టీఆర్ విద్యా సంస్థల వార్షికోత్సవంలో ఆ సంస్థలో చదువుకున్న పూర్వ విద్యార్థులు పలువురు ప్రసంగించారు. తనకు విద్యాబుద్ధులు నేర్పించి... చక్కటి భవిష్యత్తు కల్పించిన సీఎం చంద్రబాబు దంపతులకు పూర్వ విద్యార్థి హరికృష? కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం తాను సినాప్సిస్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నట్టు హరికృష? వెల్లడించారు. అలాగే ఎన్టీఆర్ విద్యా సంస్థలే తన కెరీర్ ను తీర్చిదిద్దాయని మరో పూర్వ విద్యార్థిని ఉమ శ్రీ చెప్పారు. ఎయిర్ హోస్టెస్ అయిన తాను ఎంటర్ ప్రెన్యూయర్ గా కొనసాగుతున్నట్టు ఉమ శ్రీ వెల్లడించారు. ఎన్టీఆర్ విద్యా సంస్థల ఎన్యూవల్ రిపోర్టులను స్కూల్, కాలేజీ ప్రిన్సిపాల్స్ జోజి రెడ్డి, రామరావు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ట్రస్ట్, హెరిటెజ్ ఫుడ్స్ సంస్థలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com

# విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

ఆదివారం, 28 డిసెంబర్ 2025


www.viswamvoice.com

ఆర్.డి.కీ ఎంపికైన ఆదిత్య విద్యార్థిని

## హరిప్రియను సత్కరించిన కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక కాంప్లెక్స్ రోడ్ సమీపంలో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ మరియు యూత్ రెడ్ క్రా ఎం.హరిప్రియను రిపబ్లిక్ డే సెలక్షన్స్‌లో ఎంపికైనందుకు శనివారం మధ్యాహ్నం కలెక్టర్ కార్యాలయంలో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ సిహెచ్ కీర్తి అభినందన సత్కారం లభించింది. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ ఆదిత్య వాలంటీర్ అలాగే డాక్టర్ జీవీఎస్ నాగేశ్వరరావు తపన, ఎం.హరిప్రియ తెలివితేటలు, పట్టుదల వలననే ఎంపిక అయిందని, విద్యార్థుల సమగ్రాభివృద్ధి అందరికీ ఎంతో ముఖ్యమని కలెక్టర్ కీర్తి చెప్పారు. ఎం.హరిప్రియను తయారుచేసిన ఆదిత్య నాగేశ్వరరావు, తదితర ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ బి.హెచ్.వి రమాదేవి, పోలుకొండ సాయి, ఎం.మహేశ్వరి, బి.విమల తదితరులను అభినందించారు. ఈ సందర‌్భంగా నాగేశ్వరావు కూడా తమ శుభాభినందనలు తెలియజేసి సత్కరించారు. విషయం తెలుసుకున్న చైర్మన్ డా.నల్లమిల్లి శేషారెడ్డి,ఆదిత్య విద్యాసంస్థల సెక్రటరీ డాక్టర్ సుగుణా రెడ్డి, ప్రిన్సిపాల్ సిహెచ్ ఫణికుమార్,ఎస్కే ఎన్. రెహమాన్,ఎం.చంద్రశేఖర్, డి.రామకృష్ణ, జి.శ్రీరామ్ తదితరులు హరిప్రియకు అభినందనలు తెలియజేశారు.

## నటుడు శివాజీ మాటల్లో పచ్చి ఆశ్లీలత ఉంది

### నాగేంద్ర బాబు మాటల్లో ఆశ్లీలతను ప్రోత్సహిస్తున్నట్టుగా వుంది



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** వీరు ఇద్దరు తెలుగు మహిళల ప్రతిష్టను జాతీయ స్థాయిలో సినిమా వేదిక నుండి మకిలి పట్టించే విధంగా ప్రవర్తిస్తున్నారు. ఏది ఏమైనప్పటికి శివాజీ సినిమా నటినటుల వస్త్రదారణ కోసం మాట్లాడారా ! తెలుగు మహిళలను ఉద్దేశించి మాట్లాడారో కాస్త క్లారిటీ లేక పోయింది. శివాజీ ఆడవాళ్ళ శరీర అవయవాలను నీచ బాషలో వర్నిస్తే, నాగబాబు అమ్మాయిలను ఉద్దేశిస్తు ఎలాంటి నీచ బట్టలైన వేసుకోండి అని సమర్ధించటంతో పాటుగా మగ వాళ్ళను ఉద్దేశిసిస్తు వెదవలు, దుర్మార్గులు అని శంభోదిస్తున్న నాగబాబు ఆడ - మగనో తెల్చాలి. నటుడు శివాజీ ప్రవర్తన పట్ల తెలంగాణా మహిళా కమిషన్ సుమోటోగా స్పందించి నందుకు కృతజ్ఞతలు.. అదే విధంగా సినిమా సెలబ్రేటి హోదాలో శృతిమించిన మాటలు మాట్లాడిన శివాజీ పైన, ఆడవాళ్లు బట్టలు ఎలా వేసుకున్నా సగం సగం బట్టలు వేసుకున్నా పరవాలేదు అని వంత పాడిన నటుడు నాగబాబు పైన తెలుగు సినిమా అసోసియేషన్ క్రమ శిక్షణా చర్యలు చేపట్టాలి అని మేడా శ్రీనివాస్ ఒక ప్రకటన లో తెలిపారు.

## బంగ్లాదేశ్ ఘటనకు కాజులూరులో నిరసన

### కాగడాల ర్యాలీ నిర్వహించిన హిందూ సోదరులు




**కాజులూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** బంగ్లాదేశ్లో హిందూ సోదరుడు దీపు చంద్రదాస్‌పై జరిగిన హత్యాకండకు నిరసనగా కాజులూరు గ్రామంలో కాగడాలతో ర్యాలీ నిర్వహించారు. ఈమేరకు అల్లూరి సీతారామ రాజు విగ్రహం వద్ద కోదండ రామాలయం నుంచి కాజులూరు మెయిన్ రోడ్డులో గల కృష్ణుడు గుడి సెంటర్ వరకు కాగడాలతో నిరసన ర్యాలీ కొనసాగించారు. ఈ సందర్బంగా బంగ్లాదేశీయుల దుశ్చర్యలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు హెూరెత్తించారు. బంగ్లాదేశ్‌లో జరిగిన దారుణాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అన్యం శ్రీరామచంద్రమూర్తి, సొసైటీ చైర్మన్ యాళ్ల వెంకట రమణ, యాళ్ల రవి, హిందూ సోదరులు గ్రామ ప్రజలు పాల్గొని నిరసన తెలిపారు.

## సంక్రాంతి రద్దీకి ఊరట..

**ఆరు ప్రత్యేక సర్వీసులు ప్రకటించిన రైల్వే**
**కాకినాడ, నాందేడ్, మచిలీపట్నం నుంచి రైళ్లు**
**జనవరి 11వ తేదీ నుంచి అందుబాటులోకి**
**సౌకర్యాన్ని వినియోగించుకోవాలన్న దక్షిణ మధ్య రైల్వే**



**విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రయాణికుల సౌకర్యార్థం కాకినాడ, సికింద్రాబాద్ మీదుగా వికారాబాద్, నాందేడ్ మార్గాలలో, అలాగే మచిలీపట్నం మార్గంలో మొత్తం ఆరు ప్రత్యేక రైళ్లను నడపాలని రైల్వే నిర?యించింది. ఈ ప్రత్యేక సర్వీసులలో రెండు రైళ్లు కాకినాడ నుంచి సికింద్రాబాద్ మీదుగా వికారాబాద్ వరకు నడుస్తాయి. మరో రెండు రైళ్లు నాందేడ్ -కాకినాడ మార్గంలో, మిగిలిన రెండు రైళ్లు మచిలీపట్నం - వికారాబాద్ మధ్య సేవలు అందిస్తాయి. కాకినాడ - వికారాబాద్ రైలు (07450): ఇది జనవరి 19న కాకినాడ నుంచి సాయంత్రం 4:45 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 7 గంటలకు వికారాబాద్ చేరుకుంటుంది. వికారాబాద్ - కాకినాడ రైలు (07451): ఈ రైలు జనవరి 20న వికారాబాద్ నుంచి ఉదయం 9 గంటలకు బయలుదేరి రాత్రి 9:15 గంటలకు కాకినాడకు చేరుకుంటుంది. నాందేడ్ - కాకినాడ రైలు (07452): ఇది జనవరి 12న మధ్యాహ్నం 1:30 గంటలకు నాందేడ్ నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9 గంటలకు కాకినాడ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో (07453) రైలు జనవరి 13న కాకినాడలో మధ్యాహ్నం ఒంటి గంటకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 7 గంటలకు నాందేడ్‌కు చేరుకుంటుంది. మచిలీపట్నం - వికారాబాద్ రైలు (07454): ఈ రైలు జనవరి 11, 18 తేదీల్లో ఉదయం 10 గంటలకు బయలుదేరి, మరుసటి రోజు రాత్రి ఎనిమిది గంటలకు వికారాబాద్ చేరుకుంటుంది. వికారాబాద్ - మచిలీపట్నం రైలు (07455): జనవరి 11, 18 తేదీల్లో రాత్రి 10 గంటలకు వికారాబాద్ నుంచి బయలుదేరి.. మరుసటి రోజు ఉదయం 8:15 గంటలకు మచిలీపట్నం చేరుకుంటుంది.

# ప్రజాభిప్రాయానికే పెద్దపీట

- జిల్లాల పునర్విభజనలో కొద్దిపాటి మార్పుచేర్పులు
- 927 అభ్యంతరాలు, సూచనలపై సుదీరె చర్చ
- నెల్లూరు జిల్లాకే గూడూరు...
- నక్కపల్లి డివిజన్ బదులుగా అడ్డరోడ్డు జంక్షన్
- మార్కాపురం జిల్లాకు దొనకొండ, కురిచేడు మండలాలు
- జిల్లాల పునర్విభజనపై సమీక్షలో సీఎం చంద్రబాబు
- ఈ నెల 31న తుది నోటిఫికేషన్ జారీ



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లాల పునర్విభజనపై స్వల్ప మార్పుచేర్పులతో ముందుకువెళ్లాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజన ప్రాథమిక నోటిఫికేషన్‌పై వ్యక్తమైన సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకుని తుది నోటిఫికేషన్ జారీ చేయాలని సూచించారు. గత నెల 27న జిల్లాల పునర్విభజనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది. కొత్తగా 3 జిల్లాలు, 5 రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుతో సహా వివిధ మార్పులపై నోటిఫికేషన్ విడుదల కాగా... దీనిపై నెల రోజుల పాటు ప్రభుత్వం అభ్యంతరాలను స్వీకరించింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 927 అభ్యంతరాలు, సూచనలు రాగా... వాటిపై క్యాంపు కార్యాలయంలో శనివారం మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

**నెల్లూరు జిల్లాలోకే తిరిగి 5 మండలాలు**

గూడూరు ప్రజల అభిప్రాయం మేరకు గూడూరు నియోజకవర్గంలోని 5 మండలాలలను తిరిగి నెల్లూరు జిల్లాలోనే కలపాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. అలాగే రైల్వే కోడూరును తిరుపతి జిల్లాలో, రాయచోటిని మదనపల్లి జిల్లాలో, రాజంపేట, సిద్ధవటం, ఒంటిమిట్టను కడప జిల్లాలో విలీనం చేయాలన్న అంశంపైనా చర్చ జరిగింది. అయితే దీనిపై తుది నిర?యం తీసుకోవాల్సి ఉంది. విస్తీర?పరంగా పెద్దదైన ఆదోనిని రెండు మండలాలుగా విభజించాలనే అభిప్రాయానికి వచ్చారు. మరోవైపు, అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లి డివిజన్ బదులుగా అడ్డరోడ్డు జంక్షన్ డివిజన్ ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. మునగపాకను అనకాపల్లి డివిజన్‌లోనూ, అచ్యుతాపురంను అడ్డరోడ్డు జంక్షన్ డివిజన్‌లో చేర్చాలని సమావేశంలో నిర?యించారు. రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటుకానున్న పోలవరం జిల్లాలో ఎటువంటి మార్పు చేయలేదు...ప్రాథమిక నోటిఫికేషన్‌లో పేర్కొన్నట్టుగా యధావిధిగా కొనసాగించాలని సీఎం సూచించారు.

ప్రాథమిక నోటిఫికేషన్ మేరకు ఈ ప్రాంతాలు యధావిధిగానే...

శ్రీకాకుళం జిల్లాలోని నందిగం మండలాన్ని పలాస డివిజన్ నుంచి టెక్కలి డివిజన్‌కు మార్చడం

అనకాపల్లి జిల్లాలోని చీడికాడ మండలాన్ని నర్సీపట్నం డివిజన్ నుంచి అనకాపల్లి డివిజన్‌కు మార్చడం.

కాకినాడ జిల్లాలోని సామర్లకోట మండలాన్ని కాకినాడ డివిజన్ నుంచి పెద్దాపురం డివిజన్‌కు మార్చడం

అద్దంకి రెవెన్యూ డివిజన్‌లోని అద్దంకి, బల్లికురవ, సంతమాగులూరు, జె. పంగులూరు, కొరిసపాడును ప్రకాశం జిల్లాలోకి మార్పు చేయడం

కనిగిరి రెవెన్యూ డివిజన్‌లోని మర్రిపూడి, పొన్నలూరు మండలాల్ని కందుకూరు రెవెన్యూ డివిజన్‌లోకి మార్పు... ప్రకాశం జిల్లాలో విలీనం

కందుకూరు డివిజన్‌లోని 5 మండలాలను ప్రకాశం జిల్లాకు మార్చడంతో పాటు... కందుకూరు డివిజన్‌లోని మిగిలిన రెండు మండలాలు అయిన వరికుంటపాడు, కొండాపురం మండలాలను కావలి డివిజన్‌లోకి మార్పు...

పలమనేరు డివిజన్‌లోని బంగారుపాలెం మండలాన్ని చిత్తూరు డివిజన్‌కు మార్పు

చిత్తూరు జిల్లా పలమనేరు రెవెన్యూ డివిజన్‌లోని చౌడేపల్లి, పుంగనూరును మదనపల్లి రెవెన్యూ డివిజన్‌కు మార్చడం

చిత్తూరు జిల్లా పలమనేరు రెవెన్యూ డివిజన్‌లోని సదుం, సోమలను మదనపల్లి జిల్లాలోని పీలేరు రెవెన్యూ డివిజన్‌కు మార్పు

శ్రీ సత్యసాయి జిల్లాలో కొత్తగా మడకశిర రెవెన్యూ డివిజన్ ఏర్పాటు

కదిరి రెవెన్యూ డివిజన్‌లోని ఆమదగురు మండలాన్ని పుట్టపర్తి రెవెన్యూ డివిజన్‌లో విలీనం

పుట్టపర్తి రెవెన్యూ డివిజన్‌లోని గోరంట్ల మండలాన్ని పెనుకొండ రెవెన్యూ డివిజన్‌లో చేర్చాలని సమావేశంలో నిర?యించారు. ఈ మార్పుచేర్పుల తర్వాత ఈ డిసెంబర్ 31న తుది నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేయనుంది. సమీక్షా సమావేశంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, నారాయణ, అనిత, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నేడు దత్తత గ్రామం పీఎం లంకలో

## నిర్మలా సీతారామన్ పర్యటన

### జనవరి నాటికి కోత నిరోధక కట్ట పనుల పూర్తి : కలెక్టర్ నాగరాణి



**భీమవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పశ్చిమ గోదావరి జిల్లా పెదమైనవానిలంక (పీఎం లంక) గ్రామం సమగ్ర అభివ ృద్ధిలో కీలక మైలురాయిగా నిలవనుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం గ్రామాన్ని సందర్శించనున్న నేపథ్యంలో, గ్రామంలో చేపట్టిన అభివ ృద్ధి కార్యక్రమాలు జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. విజయవాడ నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరే కేంద్ర మంత్రి, ఉదయం 11 గంటలకు పీఎం లంకలోని డిజిటల్ బిల్డింగ్‌కు చేరుకుని 'మన్ కీ బాత్' కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం సియెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన డ్రోన్లు, కృత్రిమ మేధస్సు నైపుణ్యాభివ ృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి, 'వికసిత్ భారత్- డిజిటల్ ఇండియా' థీమ్‌పై రూపొందించిన చిత్రాలను పరిశీలిస్తారు. ఈ సందర‌్భంగా గేమ్ హబ్ / గేమ్ ఫౌండేషన్, ఎగ్జిమ్ బ్యాంక్‌లతో ఎంఓయూల సంతక కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చెప్పారు. కేంద్ర మంత్రి పర్యటనలో భాగంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నాబార్డ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా జీవనోపాధి చెక్కుల పంపిణీ జరగనుందని చదలవాడ తెలిపారు. అలాగే "వికసిత్ భారత్ - డిజిటల్ ఇండియా" అంశంపై విద్యార్థుల చిత్రలేఖన పోటీలు, "వందే మాతరం" అంశంపై గాన పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం , అనంతరం డెలాయిట్ ఆధ్వర్యంలో నిర్మించిన గేబియన్ వాల్ నిర్మాణాన్ని కేంద్ర మంత్రి పరిశీలిస్తారు. నరసాపురంలో భోజన విరామం అనంతరం కవితమ్ దేవాలయంలో జరిగే కార్యక్రమంలో పాల్గొని విజయవాడకు తిరిగి వెళ్తారని కలెక్టర్ వివరించారు. పీఎం లంక గ్రామాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి దత్తత తీసుకోవడం ద్వారా గ్రామ అభివ ృద్ధికి స్పష్టమైన దిశానిర్దేశం లభించిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ప్రభుత్వ పథకాలతో పాటు కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాలు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేద మత్స్యకారుల జీవనోపాధి మెరుగుదల కోసం పడవలు, వేట జాలాలు, త్రిచక్ర వాహనాలు, ఐస్ బాక్స్‌లతో కూడిన మోపెడ్‌లను అందిస్తూ రూ.50 లక్షల విలువైన సహకారం అందించడం ప్రశంసనీయమని అన్నారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జడ్పీ హైస్కూల్ మౌలిక వసతుల అభివ ృద్ధికి భవన రంగుల పనులు, బెంచీలు, ఫర్నిచర్, సైన్స్ ల్యాబ్ పరికరాలు, కంప్యూటర్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం అందించడంతో పాటు డిజిటల్ కమ్యూనిటీ భవన్ అభివృద్ధికి తోడ్పడి రూ.21.86 లక్షల సీఎస్ఆర్ సహాయం అందించిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

సెకండరీ, టీచింగ్ అసుపత్రులకు కలిపి

## కొత్తగా 784 మంది స్పెషాలిటీ వైద్యుల రాక

**నోటిఫికేషన్ జారీ-అప్షన్ల నమోదు ప్రారంభం! - జనవరి 5లోగా విధుల్లో చేరేలా పోస్టింగులు!**
**రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడి**



**విశ్వం వాయిస్ న్యూస్ :** సెకండరీ/టీచింగ్ ఆసుపత్రులకు కొత్తగా 784 మంది పీజీ వైద్యులు (సీనియర్ రెసిడెంట్సు) జనవరి 1 నుంచి రాబోతున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. వీరి రాకతో పేదలకు వైద్య సేవలు మరింత చేరువ కాబోతున్నాయని తెలిపారు 2022-23 విద్యా సంవత్సరంలో పీజీ వైద్య విద్యలో రాష్ట్ర కన్వీనర్ కోటా కింద చేరి, కిందటి నెలలో చదువు పూర్తిచేసిన వారికి ప్రాంతీయ, సామాజిక, జిల్లా, బోధనాసుపత్రుల్లో పోస్టింగులు ఇవ్వబోతున్నామని మంత్రి తెలిపారు స్పెషాల్టీల వారీగా వీరి సేవలను సదరు ఆసుపత్రుల్లో అవసరాలకు తగ్గట్లు పొందేందుకు వీలుగా జాబితాలు రూపొందించామని శనివారం విడుదల చేసిన ప్రకటనలో మంత్రి శ్రీ సత్యకుమార్ చెప్పారు. ప్రారంభమైన ఆప్షన్ల నమోదు ఈ నెల 29వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు వెంటనే పోస్టింగులు ఇస్తామని చెప్పారు. వీటిని పొందిన వారు జనవరి 5వ తేదీలోగా విధుల్లో చేరాల్సి ఉంటుందని స్పష్టంచేశారు. ఖాళీలతో సంబంధం లేకుండా ఇకపై ప్రతి ఏడాది సీనియర్ రెసిడెంట్సు సేవలు ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంటాయని వెల్లడించారు.

6 నెలల చొప్పున బోధనాసుపత్రులు, సెకండరీ ఆసుపత్రుల్లో పనిచేయాలి!

784 మంది పీజీ వైద్యులు ఆరు నెలలు బోధనాసుపత్రుల్లో, మరో ఆరునెలలు సెకండరీ ఆసుపత్రుల్లో తప్పకుండా పనిచేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వీరికి గౌరవ వేతనం కింద రూ.80,500ను డిసెంబరు 4, 2024న జారీచేసిన జీఓ 723 ప్రకారం ప్రభుత్వం చెల్లిస్తుందని మంత్రి వెల్లడించారు. 2022-23 విద్యా సంవత్సరంలో రాష్ట్ర కన్వీనర్ కోటాలో చేరి, పీజీ వైద్య విద్య పూర్తిచేసిన వారు 784 మంది 23 స్పెషాల్టీల్లో ఉన్నారు. జనరల్ మెడిసిన్ లో 110, జనరల్ సర్జరీ-91, గైనిక్-87, ఎనస్థీషియా-81, ఆర్థో-53, పీడియాట్రిక్స్లో 58 చొప్పున ఉన్నారు. మిగిలిన వారు రేడియాలజీ, ఆప్తమాలజీ, ఈఎన్టీ, డెర్మటాలజీ, ఇతర స్పెషాల్టీలతోపాటు, పీజీ నాన్-క్లినికల్ కోర్సుల్లో పీజీ వైద్య విద్య పూర్తి చేశారు. ఈ 784 మందిలో ప్రాంతీయ, సామాజిక, జిల్లా ఆసుపత్రు(మొత్తం 102)ల్లో కలిపి 393 మంది, మిగిలిన వారు 17 బోధనాసుపత్రుల్లో పనిచేయనున్నారు. డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ పరిధిలోని సీహెచ్సీ, ఏరియా, జిల్లా ఆసుపత్రుల్లోని పడకల సంఖ్యకు అనుగుణంగా గుర్తించిన స్థానాలకు కొత్తగా రానున్న సీనియర్ రెసిడెంట్సువల్ల రోగులకు వైద్య సేవలు మరింత మెరుగుపడతాయని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధరబాబు తెలిపారు. అలాగే సదరం శిబిరాలకు సీనియర్ వైద్యులు వెళ్తున్న తరుణంలో సీనియర్ రెసిడెంట్సువల్ల వైద్య సేవలు యధావిధిగా రోగులకు అందుబాటులో ఉంటాయన్నారు.

**2014 నుంచి 2017 వరకు కొనసాగిన సీనియర్ రెసిడెంట్సు విధానం!**

రాష్ట్ర కన్వీనర్ కోటాలో పీజీ వైద్య విద్యను పూర్తిచేసిన వారు తప్పనిసరిగా ప్రభుత్వాసుపత్రుల్లో పనిచేసే విధానం 2014 నుంచి 2017 వరకు కొనసాగింది. వివిధ కారణాలతో ఆగిన ఈ విధానాన్ని రోగులకు అవసరమైన సేవలు మెరుగుపరిచేందుకు, వైద్యుల కొరత అధిగమించేందుకు మళ్ళీ పునరుద్ధరించారు. దీని ప్రకారం డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) జారీచేసిన నోటిఫికేషన్ ప్రకారం శనివారం నుంచి ఆప్షన్ల నమోదు ప్రారంభమైంది. ఈ నెల 29వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఆప్షన్ల స్వీకరణ జరుగుతుంది. కౌన్సెలింగ్ ద్వారా పోస్టింగ్‌లు ఇస్తామని చెప్పారు. తప్పనిసరి%స్తు% ఏడాదిపాటు సర్వీసు చేయని వారు రూ.40 లక్షల వరకు జరిమానా చెల్లించాల్సి ఉంటుందని డీఎంఈ డాక్టర్ రఘునందన్ తెలిపారు. పీజీ ప్రవేశాల సమయంలోనే పీజీ స్టూడెంట్స్ కాలేజీల ప్రిన్సిపాల్స్ కు బాండ్ ఇచ్చారని చెప్పారు.

మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com

## ఎడిటర్ వాయిస్

# ఏపీ ఖజానాకు జీఎస్టీ బిల్లు

ఏపీలో ఆర్థిక పరిస్థితి రాను రానూ ఇబ్బందికరంగా మారుతోంది. గత పదకొండేళ్ళుగా విభజన కష్టాల నుంచి రాష్ట్రం గట్టెక్కలేకపోతోంది అన్నది కఠోర వాస్తవం. అదే సమయంలో రాజకీయంగా విపరీతమైన పోటీతో అధికారమే పరమావధిగా పార్టీలు జనాలకు ఇస్తున్న ఉచిత హామీలు ఉండనే ఉన్నాయి. భారీ రెవిన్యూ లోటుతో ఏపీ 2014 జూన్ 2న ఏర్పాటు అయింది. 2014లో రాష్ట్రం భారీ రెవెన్యూ లోటును ఎదుర్కొంది. కాగ్ నివేదిక ప్రకారం చూస్తే కనుక 24,194 కోట్ల రూపాయలు లోటు 2014-15లోనే ఉంది.

అంతరం పెరుగుతోంది :

ఇక తరువాత చూస్తే ఆదాయాలను తెచ్చే హైదరాబాద్ లాంటి మహానగరం లేకపోవడంతో ఈ లోటు సంవత్సరాల నుంచి అలా పెరుగుతూనే ఉంది. అదే విధంగా చూస్తే కనుక తరువాతి సంవత్సరాల్లో ఆదాయానికి ఖర్చులకు మధ్య భారీ అంతరం పెరుగుతూ ఆఖరుకు పరిస్థితి ఎంతవరకూ వచ్చిందంటే సాధారణ ఖర్చుల కోసం భారీగా రుణాలు తీసుకోవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్రం రెండవ తరం జీఎస్టీ సంస్కరణలు అంటూ ఈ ఏడాది అక్టోబర్ లో తీసుకుని వచ్చిన కొత్త స్లాబుల వల్ల ఏపీ ఆదాయం ఇంకా దెబ్బ తింటోంది.

జీఎస్టీ షాక్ : జీఎస్టీ స్లాబ్స్ నుంచి మధ్యతరగతి దిగువ తరగతి ఊరట అంటూ చాలా వస్తువులను తప్పించేశారు. దాంతో వాటి వల్ల రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం పోయింది. ఏపీకి ఏకంగా ఎనిమిది వేల కోట్ల రూపాయలు తగ్గుదల వీటి ఫలితంగా ఉంటుందని ఆనాడు లెక్క వేశారు. కానీ ఆచరణలో ఇంకా ఎక్కువగానే కనిపిస్తోంది. ఈ ఏడాది అక్టోబర్ లో కొంత మేర జీఎస్టీ దెబ్బ కనిపిస్తే నవంబర్ లో అది మరింతగా పెరిగినట్లుగా గణాంకాలు వివరిస్తున్నాయి. లెక్కలు చూస్తే కనుక గత ఏడాది అక్టోబర్ లో రాష్ట్రానికి 2 వేల 777 కోట్ల రూపాయలు జీఎస్టీ ద్వారా రాబడి వస్తే ఈ ఏడాది అది బాగా తగ్గింది. ఇక గత ఏడాది నవంబర్ లో 2 వేల 827 కోట్ల రూపాయలు ఆదాయం వస్తే ఈ ఏడాది నవంబర్ లో బాగా తగ్గి 2 వేల 697 కోట్ల రూపాయలు వచ్చింది. అంటే ఇది ఒక విధంగా నాలుగు శాతం పైగానే తగ్గుదల అని అధికారులు వివరిస్తున్న నేపథ్యం ఉంది.

కేంద్రం సర్దుబాటు : ఇలా జీఎస్టీ ద్వారా తగ్గిన ఆదాయానికి కేంద్రం రాష్ట్రాలకు ఏదో విధంగా సర్దుబాటు చేయాల్సి ఉంది. కానీ ఆ విధంగా చేయడం లేదు, పైగా మధ్యతరగతి కోసం ఇదంతా సూపర్ జీఎస్టీ అని గొప్పలు చెప్పుకుంటున్నారు. దేశంలోని మిగిలిన రాష్ట్రాల పరిస్థితి ఎలా ఉన్నా ఏపీ లాంటి వాటికి జీఎస్టీ షాక్ మామూలుగా లేదని అంటున్నారు ఎందుకంటే ఆదాయం పెద్దగా గత పదకొండేళ్ళలో పెరిగింది లేదు, సేవా రంగం కానీ పరిశ్రమల రంగం కానీ ఎక్కువగా ఆదాయాన్ని ఇవ్వడం లేదు, ఈ రోజుకీ వ్యవసాయ రంగం నుంచే ఆదాయం వస్తోంది.

భారాలుగా అన్నీ : ఈ పరిస్థితులలో నెల వచ్చిదంటే చాలు ప్రభుత్వానికి ఎంతో భారం పడుతోంది సామాజిక పెన్షన్ ఏకంగా నాలుగు వేలకు పెంచేసి అరవై అయిదు లక్షల మందికి ఇస్తున్నారు అలాగే ఉచిత బస్సు అమలు చేస్తున్నారు మూడు గ్యాస్ సిలిండర్లు ఏడాదికి ఫ్రీ అంటున్నారు. రైతులకు అన్నదాతా సుఖీభవ పథకం ఉంది. వీటితో పాటు ఇతర హామీలు ఎన్నో ఉన్నాయి. దాంతో ఖజానాకు



వస్తున్నది తక్కువ ఖర్చు ఎక్కువ అవుతోంది. దీంతో అప్పులతోనే అంతా చేయాల్సి వస్తోంది. ఇది ఒక విధంగా ఆందోళనకరంగా ఉందని అంటున్నారు. అమరావతి రాజధాని కోసం కూడా అప్పులు ఒక వైపు చేస్తున్నారు. ఇలా ఏ వైపు చూసుకున్నా ఏపీ చాలా ఆర్థిక కష్టాలలో ఉంది అని అంటున్నారు.

ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

# 2025లో కూటమికి ఇదే తారకమంత్రం...!

ఏపీలోని కూటమి ప్రభుత్వం 2025లో తారకమంత్రం మాదిరిగా పఠించిన ఏకైక మంత్రం -15 ఏళ్ల ప్రభుత్వం. గత 2024లో జరిగిన ఎన్నికల తర్వాత.. తొలి ఆరేడు మాసాలు కూడా ఈ వ్యవహారం పెద్దగా చర్చకు రాలేదు. అంతేకాదు.. 2025 ఏడాది మే వరకు కూడా.. 15 సంవత్సరాల కూటమి అనే మాటే వినిపించలేదు. కానీ.. అనూహ్యంగా ఆ తర్వాత జరిగిన పరిణామాలతో తొలుత జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. ఈ విషయాన్ని ఫస్ట్ ప్రస్తావించారు. ఇక, అప్పటి నుంచి 15 ఏళ్ల కూటమి తారకమంత్రంగా మారింది. అప్పటికి ముందు జరిగిన పరిణామాలను గమనిస్తే.. వైసీపీ నాయకులు తరచుగా కూటమిపై విమర్శలు గుప్పించారు. ఈ కూటమిలో విభేదాలు వస్తున్నాయని.. నాయకులు విడిపోవడం ఖాయమని పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. నిజానికి ప్రభుత్వం ఏర్పడిన ఆరేడు మాసాల్లో ఈ



తరహా పరిస్థితి అయితే కనిపించింది. క్షేత్రస్థాయి టీడీపీ-జనసేన నాయకుల మధ్య విభేదాలు వచ్చాయి. వీటిని ఆసరా చేసుకున్న వైసీపీ.. కూటమి ఎక్కువ కాలం మనలేదన్న ప్రచారాన్ని తెరమీదికి తెచ్చారు. దీనికి సంబంధించి క్షేత్రస్థాయిలో ఉన్న కొన్ని లొసుగులను కూడా వైసీపీ నాయకులు పెద్దవి చేసి చూ పించారు. ఈ నేపథ్యంలో టీడీపీ నాయకులకు ఎలా రియాక్ట్ కావాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. ఈ పరిణామాల క్రమంలోనే జూన్‌లో నిర్వహించిన జనసేన పార్టీ ఆవిర్భావ సదస్సులో తొలిసారి.. పవన్ కల్యాణ్ కూటమి భవితవ్యంపై కీలక ప్రకటన చేశారు. ఎవరు ఉన్నా.. ఎవరు లేకున్నా.. కూటమి మాత్రం 15 సంవత్సరాలు ఇలానే బలంగా కొనసాగుతుందని చెప్పారు. ఇక, ఆ తర్వాత ఎక్కడ అవకాశం వస్తే.. అక్కడ.. కూటమి భవితవ్యంపై పవన్ కల్యాణ్ స్పందించారు. ఇక, కొన్నాళ్లకు ఇదే మాటను టీడీపీ కూడా అందిపుచ్చుకుంది. సీఎం చంద్రబాబు నుంచి మంత్రి నారా లోకే ష్ వరకు 15 ఏళ్ల తారక మంత్రాన్ని పఠించడం ప్రారంభించారు. అంతేకాదు.. క్షేత్రస్థాయిలో కీచులాడుకు నే నాయకుల విషయంలోనూ స్పష్టత ఇచ్చారు. ఇటు జనసేన అయినా.. అటు టీడీపీ అయినా.. నాయ కులు కలివిడిగా లేకపోతే.. వారికే నష్టమని స్పష్టం చేశారు. తద్వారా.. 15 ఏళ్ల కూటమిపై ఇరు పార్టీలు కట్టుబాటు ను ప్రదర్శించడం.. ఈ ఏడాది విశేషమేనని చెప్పాలి. ఇక, ఈ విషయంలో బీజేపీ పైకి చెప్పకపోయినా.. దక్షిణాదిలో విస్తరించాలన్న ప్రయత్నం ఉన్న నేపథ్యంలో బీజేపీ కూడా ఇదే పంథాలో ముందుకు సాగే అవకాశం ఉంది.

# 'కేడీ బ్రదర్స్'... అర్ధరాత్రి జంక్షన్‌లో దువ్వాడ హల్ చల్!

అవును... శ్రీకాకుళం జిల్లా రాజకీయాల్లో అర్ధరాత్రి పూట హైడ్రామా చోటుచేసుకుంది. ఇందులో భాగంగా... అర్ధరాత్రి సమయంలో నిమ్మాడ జంక్షన్ వద్ద దువ్వాడ శ్రీనివాస్ ప్రత్యక్షమై ప్రత్యర్థులకు సవాళ్లు విసిరారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైసీపీ మాజీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ వ్యవహారం గత కొంతకాలంగా అటు మీడియాలోనూ, ఇటు సోషల్ మీడియాలోనూ హాట్ టాపిక్ గా మారిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో అర్ధరాత్రి ఆయన నడిరోడ్డుపై జంక్షన్ లో హల్ చల్ చేశారు. 'చంపాలనుకుంటే రండి.. నేను రెడీ!' అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా అధికార, ప్రతిపక్ష నాయకులను ఏకతాటికి కట్టే ప్రయత్నం చేశారు దువ్వాడ! అవును... శ్రీకాకుళం జిల్లా రాజకీయాల్లో అర్ధరాత్రి పూట హైడ్రామా చోటుచేసుకుంది. ఇందులో భాగంగా... అర్ధరాత్రి సమయంలో నిమ్మాడ జంక్షన్ వద్ద దువ్వాడ శ్రీనివాస్ ప్రత్యక్షమై ప్రత్యర్థులకు సవాళ్లు విసిరారు. ఈ సందర్భంగా... రాష్ట్ర మంత్రులకు, ప్రత్యర్థులకు బహిరంగ సవాల్ విసరడం జిల్లావ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ క్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్ లను ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. ఈ సందర్భంగా... నిమ్మడ జంక్షన్ వద్ద దువ్వాడ మాట్లాడుతూ... తనను హత్య చేయడానికి ఉద్దేశపూర్వక కుట్ర జరుగుతుందని, కింజారపు అప్పన్న అనే వ్యక్తి తనకు సమాచారం అందించాడని, అన్నారు. తనపై జరుగుతున్న ఈ హత్య కుట్ర ఆరోపణలపై త్వరలో పోలీసు సూపరింటెండెంట్ కు అధికారికంగా ఫిర్యాదు చేస్తానని, మీడియాకు వెల్లడిస్తానని ఆయన తెలిపారు. ఇదే సమయంలో తాను చావుకి భయపడనని దువ్వాడ చెప్పారు. ఇదే సమయంలో.. తనను చంపాలనుకుంటే తాను ఇక్కడే ఉన్నానని.. దమ్ముంటే రావాలని.. తాను హైదరాబాద్ నుంచి ఇప్పుడే వచ్చానని.. తాను దేనికైనా



సిద్ధంగా ఉన్నానని అంటూ దువ్వాడ శ్రీనివాస్ తీవ్రస్థాయిలో ఫైరయ్యారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నిస్తే చంపేస్తారా అంటూ ఆయన నిలదీశారు. తాను బెదిరింపులకు భయపడే రకం కాదని.. తాను ఇక్కడే హైవేపైనే రెండు గంటలు ఉంటానని భీషించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక అధికార, విపక్ష నాయకులిద్దరినీ విమర్శించారు దువ్వాడ. ఇందులో భాగంగా... మంత్రి అచ్చెన్నాయుడు, వైసీపీ మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్ లను "కేడీ బ్రదర్స్"గా అభివర్ణించిన దువ్వాడ శ్రీనివాస్.. వీరిద్దరూ కలిసి జిల్లా రాజకీయాలను భ్రష్టు పట్టించారని విమర్శించారు. వాస్తవానికి వీరిలో ఒకరు అధికార పార్టీలో, మరొకరు విపక్షంలో ఉన్నప్పటికీ.. ఇద్దరు కలిసి జిల్లా రాజకీయాలను దిగజార్చారని ఆరోపించారు. ఇలా అర్ధరాత్రి సమయంలో నడిరోడ్డుపై దువ్వాడ చేసిన హల్ చల్ ఒక్కసారిగా సంచలనంగా మారింది.

### ఎప్‌స్టీన్‌తో సంబంధాలు ఉన్న వారిలో

# ఎక్కువ మంది డెమోక్రాట్లే : డొనాల్డ్ ట్రంప్



**వాషింగ్టన్, విశ్వం వాయిస్ న్యూస్ :** సంచలనం రేపిన ఎప్‌స్టీన్ సెక్స్ స్కాంకు చెందిన పత్రాలను అమెరికా న్యాయ శాఖ విడుదల చేస్తున్న నేపథ్యంలో అగ్రరాజ్యం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ డెమోక్రాట్లపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఎప్‌స్టీన్‌తో తనకు ఎలాంటి సంబంధం లేదని మరోసారి స్పష్టం చేసిన ట్రంప్, అందరూ దూరం పెట్టే ముందే తానే అతడితో సంబంధాలు తెంచుకున్నానని వ్యాఖ్యానించారు. ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేసిన క్రిస్మస్ సందేశంలో ట్రంప్ డెమోక్రాట్లను స్లీజ్‌బ్యాగ్స్ అంటూ తీవ్ర పదజాలంతో విమర్శించారు. ఒకప్పుడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌ను గొప్ప వ్యక్తిగా పొగిడిన వారు, అతడి పార్టీలకు హాజరైన వారు, అతడి దీవికి వెళ్లిన వారు, వివాదాలు మొదలైన తర్వాత మాత్రం అతడిని కుక్కలా వదిలేశారంటూ మండిపడ్డారు. ఇప్పుడు తమకు ఎప్‌స్టీన్‌తో ఎలాంటి పరిచయం లేదని అబద్ధాలు చెబుతూ చివరకు తనపై నిందలు వేస్తున్నారని ట్రంప్ ఆరోపించారు. ఎప్‌స్టీన్‌తో సంబంధాలు ఉన్న వారిలో ఎక్కువ మంది డెమోక్రాట్లేనని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారంలో ఒక్క రిపబ్లికన్ మాత్రమే ఉన్నారని తెలిపారు. తప్పుడు కథనాలు ప్రచారం చేస్తోంది: మీడియాపైనా ట్రంప్ తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యంగా న్యూయార్క్ టైమ్స్‌ను లక్ష్యంగా చేసుకుని ఫెయిలింగ్ న్యూయార్క్ టైమ్స్ అంటూ విమర్శించారు. గతంలో రష్యా కుట్ర ఆరోపణల విషయంలో తప్పుదోవ పట్టించే కథనాలు ప్రచురించిందని, ఆ కారణంగా ఆ పత్రిక క్షమాపణ చెప్పాల్సి వచ్చిందని, అనేక మంది సభ్యులను కూడా కోల్పోయిందని ట్రంప్ ఆరోపించారు. ఇప్పుడు కూడా అదే తీరులో తప్పుడు కథనాలు ప్రచారం చేస్తోందని ఆయన అన్నారు.

# అల్లం టీ Vs లెమన్ టీ.. ఆరోగ్యానికి ఏది బెస్ట్.. ఎప్పుడు ఏది తాగాలి..?

చాలామందికి కప్పు టీ లేనిదే రోజు ప్రారంభం కాదు. టీ తాగితే మైండ్ రీఫ్రెష్ అవుతుందని చాలా మంది నమ్ముతారు. చాయ్ ప్రేమికుల్లో కొందరు అల్లం టీ ఇష్టపడితే.. మరికొందరు లెమన్ టీ తాగుతుంటారు. అయితే ఈ రెండింటిలో ఏది ఆరోగ్యానికి ఎక్కువ మేలు చేస్తుంది..? అసలు ఎప్పుడు ఏ టీ తాగాలి? అనే సందేహం చాలామందిలో ఉంటుంది. వీటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

**అల్లం టీ:** అల్లంలో అద్భుతమైన యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. అల్లంలోని జింజెరాల్స్ కీళ్ల వాపును, నొప్పిని తగ్గిస్తాయి. ఉదయాన్నే కీళ్ల నొప్పులతో ఇబ్బంది పడేవారు అల్లం టీ తాగడం వల్ల ఉపశమనం లభిస్తుంది.

**దగ్గు, జలుబు:** చలికాలంలో గొంతు నొప్పి, దగ్గు, జలుబు బాధిస్తున్నప్పుడు అల్లం టీ దివ్యౌషధంగా పనిచేస్తుంది. ఇది శరీరంలో వేడిని పుట్టిస్తుంది. అంతేకాకుండా కడుపులో గ్యాస్, మంట లేదా జీర్ణక్రియ సమస్యలు ఉన్నవారికి అల్లం టీ మంచి ఎంపిక. శారీరక అలసటను తగ్గించడంలో ఇది ముందుంటుంది.




లెమన్ టీ శరీరంపై అల్లం కంటే భిన్నంగా పనిచేస్తుంది. లెమన్ టీ వాసన మనసును ప్రశాంతపరుస్తుంది. రోజంతా పని ఒత్తిడితో టెన్షన్‌గా ఉండేవారికి ఇది చాలా మేలు చేస్తుంది.

**బరువు తగ్గడం:** శరీరంలోని విషతుల్యాలను బయటకు పంపడంలో నిమ్మ టీ కీలకంగా పనిచేస్తుంది. బరువు తగ్గాలనుకునే వారు, చర్మ సమస్యలు ఉన్నవారు దీనిని ఎంచుకోవచ్చు. సరిగ్గా నిద్రపట్టని వారికి, తల భారంగా అనిపించేవారికి లెమన్ టీ ఉపశమనాన్ని ఇస్తుంది.

**ఏది ఎప్పుడు తాగాలి?:** ఈ రెండింటిలో ఏది గొప్పదనే దానికంటే మీ శరీర అవసరాలను బట్టి ఎంచుకోవడం ఉత్తమం. మీకు జలుబు ఉన్నా లేదా ఒళ్లు నొప్పులుగా ఉన్నా అల్లం టీ తాగండి. మీరు ఫ్రెష్‌గా ఉండాలనుకున్నా లేదా అధిక ఒత్తిడిలో ఉన్నా లెమన్ టీ ఎంచుకోండి.

**తయారీలో తప్పులు:** చాలామంది టీని ఎక్కువసేపు మరిగిస్తుంటారు. దీనివల్ల టీ చేదుగా మారడమే కాకుండా అల్లం లేదా నిమ్మలోని పోషకాలు నశిస్తాయి. నీరు మరిగే చివరి దశలో అల్లం లేదా నిమ్మకాయ రసం వేసి, కేవలం రెండు నిమిషాలు ఉంచి స్టవ్ ఆఫ్ చేయాలి. తర్వాత మూత పెట్టి కొద్దిసేపు ఉంచితే రుచితో పాటు పూర్తి ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయి.

క్రీస్తు ఆశించిన శాంతియుత సమాజ స్థాపనకు

# ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పిలుపు




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రేమ, శాంతి, సానుభూతి, సేవా భావాలకు ప్రతీకగా నిలిచే క్రిస్మస్ పర్వదినం ప్రతి ఒక్కరికీ కొత్త ఆశను, కొత్త స్ఫూర్తిని అందిస్తుందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్టమస్ ఈవ్ హైటీ ప్రోగ్రాం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకరికి ఒకరు అండగా నిలవడం, బలహీన వర్గాలను ఆదుకోవడం, సామాజిక బాధ్యతను పంచుకోవడం వంటి విలువలను క్రిస్మస్ పండుగ మనకు గుర్తు చేస్తుందన్నారు. ప్రేమ, కరుణకు ప్రతీకగా నిలిచిన యేసు క్రీస్తు ఆశించిన శాంతియుత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని, జిల్లా అభివృద్ధి పయనం మరింత వేగంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. స్థానిక శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ క్రీస్తు బోధించిన ప్రేమ, త్యాగం, కరుణ, శాంతి, క్షమా గుణాలను జీవితంలో అమలు చేయడమే క్రిస్మస్ పండుగ యొక్క అసలైన సందేశమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.మాధవి, జిల్లా అధికారులు, క్రైస్తవ మత పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా సర్పంచ్ జల్లి బాలరాజు జన్మదిన వేడుకలు



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబాజీపేట మండలం పుల్లేటికుర్రు గ్రామానికి చెందిన అందరివాడు, నిస్వార్థపరుడు, ప్రజల మనిషి, సంఘ సేవకుడు పుల్లేటికుర్రు సర్పంచ్ జల్లి బాలరాజు పుట్టినరోజు వేడుకలు ఎన్టీఆర్ యువసేన అధ్యక్షుడు వక్కలంక బుల్లియ్య ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో ఈ గన్నవరం నియోజకవర్గం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ తమ్ముడు గిడ్డి ఆనంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి పాల్గొన్నారు. సర్పంచ్ జల్లి బాలరాజుకి ఘనంగా సన్మానం చేసి కేక్ కట్ చేయించారు. ఈకార్యక్రమంలో పుల్లేటికుర్రు ఉప సర్పంచ్ వీరా రవి, పుల్లేటికుర్రు మాజీ ఎంపీటీసీ నూక పెయ్యి సత్యనారాయణ వర్మ, గంటి చిరంజీవి, బొట్టు బంగారం పాల్గొన్నారు. అనంతరం సర్పంచ్ జల్లి బాలరాజు చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది.

గల్ఫ్ జనసేన కమ్యూనిటీ గ్రూప్ ఆధ్వర్యంలో

# పేదలకు భోజనాలు పంపిణీ



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురంలో గల్ఫ్ జనసేన కమ్యూనిటీ ఆధ్వర్యంలో క్రిస్మస్ సందర్భంగా శనివారం రోడ్డు పక్కన నివాసం ఉండే పేదలకు, వృద్ధులకు సుమారు 100 మందికి భోజనాలు పంపిణీ చేసారు. ఇటువంటి సేవ కార్యక్రమాల్లో చెయ్యడంలో గల్ఫ్ జనసేన ఎల్లప్పుడు ముందు ఉంటుందని ఇలాంటి కార్యక్రమాలు చెయ్యడానికి సహకరిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపిన గ్రూప్ సభ్యులు అడపా శ్రీను. ఈ కార్యక్రమంలో కోనపు రెడ్డి సాయిబాబా, పత్తి చంద్రశేఖర్, వర్ధినిడి మార్కండేయ, యెరుబండి శ్రీరామచంద్రమూర్తి, జనసైనికులు, జనసేన వీర మహిళలు పాల్గొన్నారు.

మందేశ్వర స్వామి వారి దేవస్థానము

# ఆదాయ వివరాలు, అన్నదానమునకు విరాళం





**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శనివారం ఆదాయం వివరములు తైలాభిషేకముల వివిధ సేవలు టికెట్ వివరాలు ముఖమండపం 38× 700/- = 26600/-, ఏకాదశరుద్రాభిషేకం 221 × 250/- = 55,250/-, మహాన్యాస పూర్వకతైలభిషేకం = 237 × 175/- = 41,475/- స్వయం హెూమం =3 × 800/- = 2400/-, ఆయిల్ పోసుకొని దర్శనము = 185 × 80/- = 14,800/-తిలదానం = 10 ×50/- = 500/- కేశఖండన = 2 × 40/- =80/- శని శాంతి హెూమం = 4 × 1500/- =6000/- మొత్తం =1,47,105/- మరియు అన్నప్రసాదం విరాళాలుగా రూ.23,222/-లు పరోక్షపూజలు ద్వారా 80,800/-మొత్తం వెరసి రూ.2,51,127లి/- ఆదాయం వచ్చింది మందపల్లి దేవస్థానం హైదరాబాద్ వాస్తవ్యులు చంద్రశేఖర్ శ్రీ స్వామివారి అన్నదానమునకు రూ. 5116/-విరాళంగా సమర్పించిరి. అని దారపురెడ్డి సురేష్ బాబు సహాయకమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి తెలియజేశారు.

అమలాపురం పెళ్లిళ్ల వెంకన్న

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం మహిపాల వీధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రూపొందించిన క్యాలెండర్‌ను శనివారం అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఆలయ ఆవరణలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తుల ఆధ్యాత్మిక జీవనంలో క్యాలెండర్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, దేవస్థానం చేపడుతున్న ధార్మిక కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం భక్తులందరికీ శాంతి, సుఖసంతోషాలు కలిగించాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, దేవస్థాన చైర్మన్ కంచిపల్లి అబ్బులు, 7వ వార్డు కౌన్సిలర్ గండి హారికా స్వామి, ఈవో పివివి సత్యకుమార్, దర్మ కర్తల మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, కూటమి నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోనసీమలో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం

## జిల్లా ఎస్పీ రాహుల్ మీనా



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శనివారం జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఐపిఎస్ అధ్యక్షతన వార్షిక నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొత్తపేట, రామచంద్రపురం, అమలాపురం సబ్ డివిజన్లకు చెందిన డీఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తు పురోగతిని ఎస్పీ సమీక్షించి, నేరాల నియంత్రణకు సంబంధించి అధికారులకు పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి తగిన నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని ప్రజలు స్వగ్రామాలకు వెళ్లే సమయంలో ఇళ్లలో దొంగతనాలు జరగకుండా పోలీస్ గస్తీని మరింత పెంచాలని సూచించారు.అలాగే జిల్లాలో ఎక్కడా గ్యాంబ్లింగ్ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ముఖ్యంగా సంక్రాంతి పేరుతో నిర్వహించే కోడిపందాలు, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని హెచ్చరించారు. పాత కేసులు, పెండింగ్ దర్యాప్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.పండుగల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు. ఈ సమావేశంలో అమలాపురం డీఎస్పీ టి.ఎస్.ఆర్.కే. ప్రసాద్, కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీకృష్ణ, రామచంద్రపురం డీఎస్పీ రఘువీర్, డీసీఆర్‌బీ సీఐ మురళీకృష్ణ, ఏఆర్ డీఎస్పీ సుబ్బరాజు, ఏఆర్ ఆర్ఐ కోటేశ్వరరావు, ఏఆర్ ఆర్ఐ బ్రహ్మానందం, జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి హయాంలో ఆత్రేయపురం మండలం సమగ్రంగా అభివృద్ధి చెందుతుంది

## తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం - నాయకులకు, కార్యకర్తలకు తగిన న్యాయం చేస్తాం
## స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి సత్తా చాటాలి - ఆత్రేయపురం తెదేపా మండల విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శనివారం ఆత్రేయపురంలో ముదునూరి వెంకటరాజు స్వగృహంలో జరిగిన తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఆయన మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చాక ఆత్రేయపురం మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. బొబ్బర్లంక - వద్దపర్రు రహదారి పనులు త్వరలోనే పూర్తి అవుతాయన్నారు. కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని టెంపుల్ టూరిజంలో భాగంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. వచ్చేనెల 11, 12, 13వ తేదీల్లో జరిగే సంక్రాంతి సంబరాలను విజయవంతం చేయాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆత్రేయపురం పేరు ప్రఖ్యాతలు ఇనుమడించేలా ఈ సంబరాలు నిర్వహిస్తున్నామన్నారు. డ్రాగన్ పడవ పోటీలు, ఈత పోటీలు, లొల్ల లాకుల వద్ద ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు జరుగుతుందన్నారు. లొల్లలాకుల పునర్నిర్మాణానికి కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో రహదారులు డ్రైనేజీలు తదితర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. 2029లో సైతం ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. నియోజకవర్గంలో దరఖాస్తు చేసుకున్న అందరికీ ముఖ్యమంత్రి సహాయనిధి అందిస్తున్నామన్నారు. పాస్టర్లకు నెలకు రూ.5వేల చొప్పున ఒకేసారి రూ.60వేలు అందించడం జరిగిందన్నారు. ఎమ్ఎస్ఎమ్ ఈ సదస్సులు నిర్వహించామని డ్వాక్రా మహిళలు, యువత స్వయం ఉపాధికి సంబంధించిన ఆలోచన చేస్తే సబ్సిడీ రుణం అందేలా అవగాహన కోసం రావులపాలెంలో కార్యాలయం ఏర్పాటు జరిగిందన్నారు. సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో బాగా కష్టపడి పని చేసిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ప్రశంసపత్రాలు అందజేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు అందరూ ఐక్యమత్యంతో కల్సి ముందుకు రావాలన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు గెలవాలన్నారు. ఆత్రేయపురం మండలం నుంచి పార్టీ పదవులు, దేవాలయాల పాలకమండలి పదవులు పొందిన వారిని సత్కరించారు. పార్టీ కోసం కృషి చేసే ప్రతీ కార్యకర్తకు నాయకునికి న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, ముదునూరి వెంకటరాజు, కాయల జగన్నాథం, ముళ్ళపూడి భాస్కరరావు,మద్దూరి సుబ్బారావు, నాగిరెడ్డి సత్యనారాయణ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీల కార్యక్రమంలో

# పాల్గొన్న జిల్లా అధ్యక్షులు చిర్ల

## ఈస్ట్ గోదావరి VS నెల్లూరు మ్యాచ్‌ను టాస్ వేసి ప్రారంభించిన చిర్ల



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మండలం వెదిరేశ్వరం గ్రామంలో ఈరోజు మాజీ వైస్ ఎంపీపీ దండు సుబ్రహ్మణ్యేశ్వర వర్మ ఆధ్వర్యంలో దండు సాయి ఆకాష్ వర్మ మెమోరబుల్ టోర్నమెంట్ 10వ రాష్ట్ర స్థాయి నెట్ బాల్ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్షిప్ పోటీల కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి అతి చిన్నవయసులోనే రాష్ట్ర స్థాయి నెట్ బాల్ ఆటలో అత్యున్నత ప్రతిభ కనబరిచి దురదృష్టవసాత్తు అకాల మరణానికి గురైన దండు సాయి ఆకాష్ వర్మ ఆసక్తి మేరకు తన తండ్రి దండు సుబ్రహ్మణ్యేశ్వర వర్మ ఈ రాష్ట్ర స్థాయి పోటీలను వెదిరేశ్వరం గ్రామంలో నిర్వహించటం జరిగింది.అనంతరం జగ్గిరెడ్డి టాస్ వేసి ఈస్ట్ గోదావరి VS నెల్లూరు జట్ల మధ్య మ్యాచ్‌ను ప్రారంభించారు. అనంతరం వివిధ జిల్లాల నుండి విచ్చేసిన క్రీడాకారులను ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర క్రైమ్ రివ్యూ సమావేశం

## నేరాల నివారణపై సమగ్ర సమీక్ష

**తాడేపల్లి, విశ్వం వాయిస్ న్యూస్ :** తాడేపల్లిలో రాష్ట్ర స్థాయి క్రైమ్ రివ్యూ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ప్రస్తుత ఏడాదిలో నమోదైన నేరాలు, వాటిపై విధించిన శిక్షలు, కేసుల పురోగతిపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. నేరాల నియంత్రణ, కేసుల త్వరిత పరిష్కారం దిశగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. సైబర్ క్రైమ్, క్రిప్టో కరెన్సీ దుర్వినియోగం, బ్లాక్ చైన్ టెక్నాలజీ, డీప్ ఫేక్ టెక్నాలజీ వంటి ఆధునిక సవాళ్లను ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన నివారణ చర్యలపై మంత్రి అనిత అధికారులతో చర్చించారు. సమావేశంలో భాగంగా నేర పరిశోధనలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 12 మంది అధికారులను సన్మానించారు. వారి సేవలను ప్రశంసిస్తూ, ఇతరులకు ప్రేరణగా నిలవాలని సూచించారు. నూతన సంవత్సరంలో కేసుల పరిష్కారానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత విస్తృతంగా వినియోగించి, నిందితులకు త్వరగా శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి అనిత ఆదేశించారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులు, నిపుణులైన ప్రొఫెసర్లు పాల్గొని తమ సూచనలు, అభిప్రాయాలను వెల్లడించారు. రాష్ట్రంలో నేరాల నియంత్రణకు సమన్వయంతో కూడిన కార్యాచరణ అవసరమని స్పష్టం చేశారు. సిఐడి డిజి డాక్టర్ రవిశంకర్, లీగల్ అడ్వైజర్ లక్ష్మణరావు, పదిమంది సిఐడి ఎస్పీలు పాల్గొన్నారు.

# వాడపల్లి వెంకన్న నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారు



**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం భక్తిశ్రద్ధల మధ్య శ్రీ స్వామి వారి 2026 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తపేట శాసన సభ్యులు బండారు సత్యానందరావు ముఖ్య అతిథిగా పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం కోనసీమ ప్రజల ఆరాధ్య దైవక్షేత్రమని, స్వామి వారి కృపతో ప్రాంత ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం తరఫున అన్ని విధాల సహకారం అందిస్తామని తెలిపారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా ఆలయ పాలకమండలి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. భక్తుల విశ్వాసానికి అనుగుణంగా ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పాలకమండలి పనిచేస్తోందన్నారు. 2026 క్యాలెండర్ ద్వారా స్వామి వారి ఉత్సవాలు, పూజా కార్యక్రమాల వివరాలు భక్తులకు చేరువ అవుతాయని చెప్పారు. ఆలయ నిర్వహణలో పారదర్శకతతో పాటు భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, పాలకమండలి సభ్యులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ రాజు) డిప్యూటీ కమీషనర్ నల్లం సూర్య చక్రధరరావు, ఆలయ అధికారులు అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యాటక రంగంపై కోనసీమకు చోటు కల్పిస్తాం..

## కేరళ తరహాలో టూరిజం అభివృద్ధికి కృషి - కర్టెన్ రైజర్ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు



**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కేరళ తరహా అందాలు ప్రతిబింబించే కోనసీమ ప్రాంతాన్ని ప్రపంచ పర్యాటకుల దృష్టికి తీసుకువెళ్లడం కోసం డ్రాగన్ పడవల పోటీలు, ఈత పోటీలు, ముగ్గుల పోటీలు, గాలి పటాల పోటీలు నిర్వహిస్తున్నట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శనివారం ఆత్రేయపురంలో జరిగిన పోటీలకు సంబంధించిన కర్టెన్ రైజర్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.గత ఏడాది కన్నా పెద్ద ఎత్తున పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆత్రేయపురంలో తాడిపూడి, లొల్ల లాకుల వద్ద సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ అసోసియేషన్, రాష్ట్ర టూరిజం డిపార్ట్మెంట్ ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఈ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గోదావరి, వశిష్ట నదుల మధ్యలో ఉన్న ఈ ప్రాంతంలో టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం పరంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తామన్నారు. మహిళలు, పిల్లలు అందరూ పాల్గొనేలా ఆత్రేయపురం ఉత్సవంలా జరిపిస్తామన్నారు. లొల్ల లాకులు వద్ద ఆత్రేయపురం పూతరేకులు, పచ్చళ్ళు, పిచ్చుక గూళ్ళు, పాలకోవా, మామిడి తాండ్ర మొదలైన స్థానిక రుచులతో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తామన్నారు. ప్రఖ్యాత కోనసీమ తిరుమల వాడపల్లి ఈవెంకటేశ్వర స్వామి వారి ఆలయం కేంద్రంగా టెంపుల్ టూరిజం అభివ ృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్,వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ రాజు) తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, ఆత్రేయపురం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు కూసంపూడి రామకృష్ణంరాజు, కొత్తపేట డి.ఎస్.పి.సుంకర మురళీమోహన్, పూర్వపు తహశీల్దార్ పి.రాజేశ్వర రావు, ఎం.పి.డి.ఓ.బి.కె.ఎస్.ఎస్.రామన్, తహశీల్దార్ రాపాక దుర్గా రామచంద్ర మూర్తి (రాంబాబు) కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



దేశ నిర్మాణంలో

# విద్యార్థులను భాగస్వామ్యం చేయాలి



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** భారతదేశ నిర్మాణంలో విద్యార్థులను భాగస్వామ్యం చేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ మాజీ సమన్వయకర్త ఘంటా బాలుదొర పిలుపును ఇచ్చారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం నెల్లిపూడి మండల ప్రజా పరిషత్తు ప్రాధమికోన్నత పాఠశాలలో శనివారం వీర బాల దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులు, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. దేశాన్ని, ధర్మాన్ని కాపాడ్డం కోసం ప్రాణాలు అర్పించిన సిక్కుల 10 మత గురువు గురు గోవింద సింగ్ నలుగురు కుమారుల వీర గాథలను తెలుపుతూ రాజ్యాన్ని కాపాడ్డంలో మొగలులతో యుద్ధం చేసి ప్రాణాలు కోల్పోయారని, మరొక ఇద్దరు జోరావర్ సింగ్ , ఫతే సింగ్ చిన్నతనంలోనే హిందూ ధర్మ పోరాటంలో నవాబుల చేతిలో బంధీలై సజీవ దహనం అయ్యారు అన్నారు. విద్యార్థులకు దేశ నిర్మాణంలో పిల్లలను భాగస్వామ్యం చేసే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను బాలుదొర కోరారు. దేశ రక్షణకు ఆపరేషన్ సింధూర్ సమయంలో మన సైనికులకు లస్సీ మజ్జిగ, రొటీలను అందించి రాష్ట్రపతి నుంచి వీర్ బాల్ అవార్డు అందుకున్న 10 సంవత్సరాల పంజాబ్ బాలుడు శ్రవణ్ సింగ్ ను చూసి ప్రేరణ పొందాలని కోరారు. అదేవిదంగా ఉపాధ్యాయులు కూడా నిజమైన చరిత్రను భోధించి భవిష్యత్ భారత్ పౌరులైన నేటి విద్యార్థులను భాధ్యాయుతంగా సుశిక్షితులుగా తయారు చేయాలని ఘంటా బాలుదొర కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం కార్యకర్తలు మునశాల రాజు, మండల కార్యదర్శి కోట సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన సచివాలయం ఉద్యోగి వంశీ

## ఆకలి ఫౌండేషన్ సేవలు అభినందనీయం



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** సమాజ హితాన్ని దృష్టిలో ఉంచుకుని కాకినాడ రూరల్ తిమ్మాపురం అవంతి నగర్ కు చెందిన పెనుపోతుల వంశీకృష్ణ స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ప్రమాదం జరిగి సచ్చరిత్ర సిద్ధమవుతున్న వ్యక్తికి డ్యూటీ ముగించుకుని వెళ్ళి రక్తదానం చేసి మానవతా విలువలకు నిదర్శనంగా నిలిచారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ, రక్తదానం చేయడం వల్ల మరొకరి ప్రాణం కాపాడే అవకాశం లభిస్తుంది. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి రక్తదానం చేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకలి ఫౌండేషన్ డైరెక్టర్ పెంకే గోవిందరాజులు(గోపి) పాల్గొని రక్తదాతను అభినందించారు. రక్తదానంతో అనేక ప్రాణాలు నిలబడతాయని వారు పేర్కొన్నారు.

వెంకటనగరం గ్రామంలో పర్యటించిన

# ప్రత్తిపాడు వైసిపి నాయకులు

క్రిస్మస్ కానుకగా నిరుపేదలైన 50 మందికి చీరలు పంపిణీ

కాలు గాయంతో ఉన్న శివకు రూ. 5వేలు ఆర్థిక సాయం : ముదునూరు మురళీకృష్ణంరాజు





**ప్రత్తిపాడు, విశ్వం వాయిస్ న్యూస్ :** గిరిజన గ్రామం వెంకటనగరంలో పర్యటించిన ప్రత్తిపాడు వైఎస్ఆర్సిపి నాయకులు, నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు నిరుపేదలైన గిరిజన మహిళలకు క్రిస్మస్ కానుకగా 50 చీరలు పంపిణీ చేసి తాను రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తూ అందరి మన్ననలను అభిమానాన్ని సంపాదించుకుంటానని నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టమొచ్చినా మీ కుటుంబంలో ఒకడిగా నిలబడతానని భరోసా కల్పించారు. అనంతరం అదే గ్రామంలో కాలు గాయంతో ఉన్న వార్డు మెంబర్ మాదాసు శివ కు 5000 రూపాయలు ఆర్థిక సాయం చేసి ధైర్యం చెప్పి ప్రతి ఒక్కరూ మత బేధాలను విడిచిపెట్టి కలసికట్టుగా ఉండాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి గ్రామ అధ్యక్షుడు ఏనుగు మార్ని బాబు, వైసీపీ నాయకులు వెలుగుల రాజబాబు, ముప్పిడి నూకరాజు, బైపా దొంగబ్బాయి, మరిపి రెడ్డి శ్రీను, కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు, యాళ్ళ ఏసు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమెరికాలో దాడి..

# భారత సంతతి విద్యార్థి అరెస్టు



**విశ్వం వాయిస్ న్యూస్ :** కుటుంబసభ్యుల పైనే పలుమార్లు దాడికి పాల్పడిన కేసులో అమెరికాలో భారత సంతతి విద్యార్థిని కొల్లిన్ కౌంటీ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడికి తెలుగు మూలాలున్నట్లు సమాచారం. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. టెక్సాస్ యూనివర్సిటీలో చదువుతోన్న 22 ఏళ్ల మనోజ్ సాయి లేళ్ల అనే భారత సంతతి యువకుడు తరచూ తమపై బెదిరింపులకు దిగుతూ, దాడి చేస్తున్నట్లు అతడి కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు అతడిని అరెస్టు చేశారు. ఓ ప్రార్థనా స్థలంలో ఉద్దేశపూర్వకంగా అగ్నిప్రమాదానికి పాల్పడటం, కుటుంబసభ్యులపై ఉగ్ర బెదిరింపులకు దిగడం, తమ ఇంటికి నిప్పు పెట్టడానికి ప్రయత్నించడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కొంతకాలంగా అతడు పలు మానసిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కేసుపై దర్యాప్తు కొనసాగుతోందన్నారు.

# జ్ఞానేశ్వరిదేవి మాతాజీకి పరమేశ్వరైక్య వీడ్కోలు..!

**ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ - మాతాజీ పార్థివ దేహానికి ఘన నివాళులు - అంతిమ సంస్కారంలో వేలాదిగా పాల్గొన్న భక్తులు**





**ప్రత్తిపాడు, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు మండలం శాంతిఆశ్రమం గ్రామంలోని శాంతి ఆశ్రమం (ది మిషన్ ఆఫ్ పీస్) రెండవ పీఠాధిపతి జ్ఞానేశ్వరిదేవి మాతాజీ (95) అంత్యక్రియలను తోటపల్లిలో శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహించారు. మాతాజీ 9 వ ఏట నుంచి ఆధ్యాత్మిక చింతనలో ఉంటూ ఆజన్మ బ్రహ్మచారిణిగా, శాంతి ఆశ్రమం రెండో పీఠాధిపతిగా 43 ఏళ్లుగా ఆధ్యాత్మిక సేవలను అందిస్తూ దేశ వ్యాప్తంగానే కాకుండా అమెరికా, స్విట్జర్లాండ్, దక్షిణాఫ్రికా దేశాలతో పాటు ప్రపంచ వ్యాప్త భక్తులను సంపాదించుకున్న మాతా జ్ఞానేశ్వరిదేవి శుక్రవారం ఉదయం మరణించిన విషయం పాఠకులకు తెలిసిందే. మాతాజీ పార్థివ దేహాన్ని భక్తుల సందర్శనార్థం 24 గంటల పాటు శనివారం ఉదయం వరకూ ఆశ్రమ వ్యవస్థాపక పీఠాధిపతి ఓంకారం స్వామిజీ సమాధి మందిరంలో చలువ పెట్టెలో భద్రపరిచారు. ఈ పార్థివ దేహాన్ని కడసారి పెద్ద ఎత్తున పలువురు ప్రముఖులు, ఆధ్యాత్మికవేత్తలు, రాజకీయ నాయకులు, ప్రజలు దర్శించారు. ఆమె భౌతిక కాయంపై పూలమాలలు, పుష్ప గుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. సంతాపాలను తెలిపారు. భక్తులు, అనుయాయులు, అభిమానులు బాధాతప్త హృదయాలతో పరమేశ్వరైక్య వీడ్కోలు పలికారు. మాతాజీ మరణం పట్ల ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ తన దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మాతాజీ మరణ వార్తతో ఆశ్రమాన్ని శనివారం సందర్శించి, మాతాజీ పార్థివ దేహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాతాజీ ఈ సమాజానికి చేసిన ఆధ్యాత్మిక, సామాజిక సేవలు చిరస్మరణీయమని, వేలాది మంది భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శిగా నిలిచి సమాజంలో శాంతి, సదాశయాలను విస్తరణకు ఆధ్యాత్మిక కృషి చేశారని పేర్కొన్నారు. మాతాజీ మరణం ఆశ్రమానికి మాత్రమే కాక ప్రపంచానికి తీరని లోటని ఎమ్మెల్యే తెలిపారు. మాతాజీ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆశ్రమ సభ్యులకు, భక్తులకు ఈ దుఃఖాన్ని భరించే శక్తిని ఆ భగవంతుడు ప్రసాదించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఆశ్రమ నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సాయిప్రియ సేవా సమితి 178వ వారం అన్నదానం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సాయిప్రియ సేవా సమితి ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం కేంద్రం పిఠాపురం పశువుల సంతలో అన్నదాతలైన రైతులకుగా నిరవధికంగా వారానికి ఒక రోజు చొప్పున శనివారం మధ్యాహ్నం పూట ఆంధ్రా అన్నపూర్ణ డొక్కా సీతమ్మ గుర్తుగా డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం పేరుతో నిర్వహిస్తున్న అన్నదానం ఈ శనివారంతో 178 వ వారానికి చేరుకుంది. అన్ని దానాల కన్న అన్నదానం మిన్న అన్న లోకోక్తి అనుసారం దేశానికి వెన్నెముకైన అన్నదాతకు పెట్టెడు అన్నం పెట్టి వారిని ఆదుకుంటే అదే మహా భాగ్యమని భావించిన కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాస్ తలంచారు. గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామానికి చెందిన శ్రీనివాస్ స్థానికంగా 2010 లో సాయిప్రియ సేవా సమితిని స్థాపించి, దానికి వ్యవస్థాపక అధ్యక్షులుగా కొనసాగుతూ శంఖవరం మండలం కత్తిపూడి కేంద్రంగా సాయిప్రియ సేవా సమితి ద్వారా వివిధ ప్రజాభివృద్ధి, సంక్షేమ, అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలను 16 ఏళ్ళుగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్న సదుపాయ కేంద్రం పేరుతో పిఠాపురం పట్టణంలో పశువుల సంత కేంద్రంగా రైతులు, పశువుల బేరగాళ్ళు, మధ్యవర్తులు, స్థానిక వివిధ ఆస్పత్రులకు వచ్చే దూర ప్రాంతాల రోగులకూ ప్రతీ శనివారం మధ్యాహ్నం అన్నదానాన్ని నిర్వహిస్తూ ఉన్నారు. ఈ అన్నదానం ఈ శనివారంతో 178 వ వారానికి చేరుకుంది. దీనిని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో నిర్వహిస్తున్నారు. నేటి మధ్యాహ్నం రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, వివిధ ఆస్పత్రులకు వచ్చిన ఔట్ పేషెంట్లకు కలిపి 700 మందికి అన్నదానం చేశారు. ఆహార పదార్థాలు వడ్డనలో స్వచ్ఛందంగా సేవలను అందించిన కోలా నాని, సఖినాల లచ్చబాబు, జ్యోతుల నాని, విప్పర్తి శ్రీనులను సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు అభినందించారు. తమ ఈ సేవలను పిఠాపురం పశువుల సంతకు వచ్చే రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని శంఖవరం మండలం కత్తిపూడిలోని సాయిప్రియా సేవా సమితి ప్రధాన కార్యాలయం ఓ ప్రకటనలో కోరింది.

# మూడు జిల్లాలకు లైన్ క్లియర్! తిరుపతి జిల్లాలో మార్పులు?




ఏపీలో మూడు కొత్త జిల్లాల ఏర్పాటుకు లైన్ క్లియర్ అయినట్లు సమాచారం. మార్కాపురం, మదనపల్లె, పోలవరం జిల్లాలను ఏర్పాటు చేసేందుకు గత నెల 27న ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ప్రచురించిన విషయం తెలిసిందే. ఈ ప్రతిపాదనపై ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించింది. అయితే కొత్త జిల్లాల ఏర్పాటుపై పెద్దగా అభ్యంతరాలు లేకపోగా, తిరుపతి జిల్లాలో ఉన్న మూడు మండలాలను నెల్లూరు జిల్లాలో కలపాలంటూ పెద్ద ఎత్తున ప్రజలు ప్రభుత్వానికి వినతలు పంపినట్లు తెలుస్తోంది. వెంకటగిరి ఎమ్మెల్యే కరుగొండ్ల రామక ృష? సైతం ఇదే అభిప్రాయం వ్యక్తం చేయడం, ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ప్రజాభిప్రాయాన్ని తెలియజేశారని అంటున్నారు. దీంతో గతంలో తిరుపతి జిల్లాలో కలిపిన మూడు మండలాలను తిరిగి నెల్లూరు జిల్లాలో కలిపేలా ప్రభుత్వం ఆలోచన చేస్తోందని అంటున్నారు. మూడు కొత్త జిల్లాలతోపాటు, ఆరు రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుపై ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయగా, గూడూరు డివిజన్ లో ఉన్న కలువాయి, సైదాపురం, రావూరు మండలాలను నెల్లూరు జిల్లాలో కలపాలని పెద్ద ఎత్తున ప్రతిపాదనలు వచ్చాయి. గతంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ సందర?గా నెల్లూరు జిల్లాలో ఉన్న ఈ మూడు మండలాలను తిరుపతి జిల్లా పరిధిలోని గూడూరు డివిజన్ లో కలిపారు. దీంతో ఆ మండల వాసులకు జిల్లా కేంద్రం దూరమైందని భావనతో ఆందోళనలు నిర్వహించారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఇప్పటికీ ఆయా మండలాల వాసులు నిరసిస్తున్నారని చెబుతున్నారు. గత కొద్దిరోజులుగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నారు. ఈ నిరసన కార్యక్రమాల్లో టీడీపీ నేతలు, కార్యకర్తలు కూడా పాల్గొంటున్నట్లు ప్రభుత్వం ద ృష్టికి వెళ్లినట్లు చెబుతున్నారు. సీఎం చంద్రబాబు సైతం ఆ మూడు మండలాల ప్రజల ఆందోళనలను తెలుసుకుని ఆశ్చర్యపోయారంటున్నారు. ప్రజలు అంతలా వ్యతిరేకిస్తున్నా, తిరుపతి జిల్లాలో ఎందుకు కలపాల్సివచ్చిందో తెలుసుకోవాలని సీఎం సంబంధిత అధికారులను ఆదేశించినట్లు సమాచారం. ప్రజల అభ్యంతరాలతో కలువాయి, సైదాపురం, రావూరు మండలాలను నెల్లూరులో విలీనం చేసేలా నిర?యం తీసుకునే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. నోటిఫికేషన్ ప్రకారం 27వ తేదీ శనివారంతో ప్రజాభిప్రాయం తెలుసుకునే గడువు పూర్తవుతుందని చెబుతున్నారు. 28న జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుపై మంత్రివర్గ ఉపసంఘం మరోసారి సమావేశం అవుతుందని, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, సలహాలపై నిర?యం తీసుకుంటుందని చెబుతున్నారు. మూడు కొత్త జిల్లాల ఏర్పాటు నిర్ణయంతోపాటు మూడు మండలాలను తిరిగి నెల్లూరులో కలపడం, కర్నూలు జిల్లాలోని అదోని మండలాన్ని విభజించడంపై ఆ రోజు ప్రభుత్వ నిర?యం వెలువడే అవకాశం ఉందంటున్నారు. గతంలో ప్రతిపాదించిన విధంగా ఆదోని మండలాన్ని రెండుగా విభజంచే ప్రక్రియకు ఫుల్ స్టాప్ పెట్టే పరిస్థితి ఉందని చెబుతున్నారు. ఈ మండలంలోని సుమారు 17 గ్రామాలను కొత్తగా ఏర్పాటు చేయబోయే పెద్ద హరివాణం మండలంలో కలపనున్నట్లు ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే ప్రతిపాదిత కొత్త మండలంపై రెండు మూడు గ్రామాల వారు మాత్రమే సానుకూలంగా ఉన్నారని, మిగిలిన గ్రామాల వారు వ్యతిరేకిస్తున్నట్లు ప్రభుత్వానికి నివేదిక అందింది. కొత్తగా ఏర్పాటయ్యే పెద్ద హరివాణం మండల కేంద్రం ఆయా గ్రామాలకు 40 కి.మీ. దూరం ఉండటం, అక్కడికి వెళ్లాలన్నా అదోని వచ్చి వెళ్లాల్సిన పరిస్థితిని గ్రామస్తులు ప్రభుత్వం ద ృష్టికి తీసుకువెళ్లినట్లు చెబుతున్నారు. దీంతో అదోని మండల విభజనను నిలిపివేయనున్నట్లు చెబుతున్నారు.

# మాధవీలత విషయంలో జేసీ ప్రభాకర్ రెడ్డి ఆసక్తికర నిర్ణయం!



తాడిపత్రి టీడీపీ మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి.. బీజేపీ నేత, సినీనటి మాధవీలత మధ్య ఈ ఏడాది ప్రారంభంలో నూతన సంవత్సర వేడుకల నిర్వహణ సందర్భంగా మొదలైన ఇష్యూ తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. తాడిపత్రి టీడీపీ మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి.. బీజేపీ నేత, సినీనటి మాధవీలత మధ్య ఈ ఏడాది ప్రారంభంలో నూతన సంవత్సర వేడుకల నిర్వహణ సందర్భంగా మొదలైన ఇష్యూ తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. 2024 డిసెంబర్ 31న తాడిపత్రిలోని జేసీ పార్కులో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంపై మాధవీలత కామెంట్స్ తో మొదలైన ఈ వ్యవహారం.. అనంతరం జేసీ ప్రభాకర్ రెడ్డి రియాక్షన్ తో ఒక్కసారిగా వేడెక్కింది. ఈ క్రమంలో పోలీసు కేసులు, వరుస ఫిర్యాదులు, ఘాటు విమర్శల అనంతరం.. ఇద్దరూ ఒకరికొకరు క్షమాపణలు చెప్పుకున్న పరిస్థితి! ప్రధానంగా మాధవీలతపై చేసిన వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు రావడంతో జేసీ ప్రభాకర్ రెడ్డి క్షమాపణలు చెబుతూ.. ఆవేశంలో అలా జరిగిపోయింది అని వ్యాఖ్యానించారు! దీంతో ఈ వ్యవహారం టీకప్పులో తుఫానులా ముగిసిపోయింది! ఈ నేపథ్యంలో మళ్లీ న్యూ ఇయర్ వేడుకలు రావడంతో ఈసారి జేసీపీ కొత్త ఆలోచన చేశారు. అవును... గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది నూతన సంవత్సర వేడుకలను జేసీ ప్రభాకర్ రెడ్డి తనదైన శైలిలో నిర్వహించాలని తలంచారు! అయితే ఎవరూ ఊహించని రీతిలో అన్నట్లుగా.. గతంలో ఈ వేడుకపై తీవ్ర విమర్శలు చేసిన మాధవీలతనే ఈసారి వేడుకలకు చీఫ్ గెస్ట్ గా పిలవబోతున్నామని తెలిపారు. అయితే.. ఆమె వస్తుందో లేదో మాత్రం తమకు తెలియదని అన్నారు. దీంతో.. ఈ వ్యవహారం మరింత హాట్ టాపిక్ గా మారింది. ఈ నేపథ్యంలో.. జేసీ ప్రభాకర్ రెడ్డి ఆహ్వానాన్ని మన్నించి మాధవీలత.. తాడిపత్రిలోని నూతన సంవత్సరం వేడుకలకు హాజరవుతారా.. లేక, లైట్ తీసుకుంటారా అనేది ఆసక్తిగా మారింది. అయితే గతంలో ఇద్దరి మధ్యా తీవ్ర ఘర్షణ వాతావరణం చోటు చేసుకున్నా.. తర్వాత తాము కాంప్రమైజ్ అయ్యామని జేసీ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఈసారి వేడుకలకు ఆమె చీఫ్ గెస్ట్ అంటూ వ్యాఖ్యానించారు! కాగా... 2024 డిసెంబర్ 31న తాడిపత్రిలోని జేసీ పార్కులో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంపై మాధవీలత కామెంట్స్ తో 'జేసీపీ వర్సెస్ మాధవీలత' వ్యవహారం మొదలైన సంగతి తెలిసిందే. ఇలాంటి వేడుకలకు వెళ్లకూడదని, తిరుగు ప్రయాణంలో అర్ధరాత్రి వేళ ఏదైనా జరిగితే ఎవరు కాపాడతారని ప్రశ్నిస్తూ.. అలాంటి వేడుకలకు వెళ్లొద్దని మాధవీలత సూచించారు! దీంతో.. జేసీ ప్రభాకర్ రెడ్డి ఒక్కసారిగా భగ్గుమన్నారు. ఇందులో భాగంగా.. మాధవీలత కామెంట్స్ ని తప్పుబడుతూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఊహించని స్థాయిలో స్పందించారు! దీంతో తనను కించపరిచేలా జేసీ మాట్లాడారంటూ మాధవీలత ఫిర్యాదు చేశారు. జేసీ అనుచరులు, అభిమానులు తనను చంపుతామని బెదిరిస్తున్నారని చెబుతూ.. జేసీ ప్రభాకర్ రెడ్డి నుంచి తనకు ప్రాణహాని ఉందని కూడా తెలిపారు. అలా రకరకాల కేసులు, ఆరోపణల అనంతరం.. పరస్పర సారీలతో నాడు ఆ ఎపిసోడ్ ముగిసింది!



# నగరంలో మీరు చేసిన అభివృద్ధి చూపించండి..?

- శిలాఫలకాలు ధ్వంసం చేసే సంస్కృతి మీది - ప్రజల శ్రేయస్సు,సిటీనీ అభివృద్ధి మా సంస్కృతి
- సిటీ టీడీపీ మహిళలు కొంచెం సంస్కారవంతంగా ప్రవర్తించండి...



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** నగరంలో మీరు చేసిన అభివృద్ధి చూపించండి.. సిటీ టీడీపీ మహిళలు కొంచెం సంస్కారవంతంగా ప్రవర్తించండి అని మార్తి లక్ష్మీ ప్రశ్నించారు. శనివారం ఉదయం రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా వైయస్ ఆర్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు మార్తి లక్ష్మీ మాట్లాడుతూ రాజమండ్రి సిటీ అభివృద్ధి మీ ఎమ్మెల్యే చేశారా..మా పార్టీ మా భరత్ రామ్ చేశారు.మీరు ప్రారంభోత్సవాలు చేస్తున్నారు అంతే తేడా, మోరంపూడి ఫ్లై ఓవర్ నిర్మాణ ఘనత ఎప్పటికీ మాజీ ఎంపీ భరత్ రామ్, శిలాఫలకాలు ధ్వంసం..మా సంస్కృతి, ప్రజల శ్రేయస్సు, సిటీ అభివృద్ధి మా సంస్కృతి.. భరత్‌ని మీరు ఎలాగన్నా మాట్లాడొచ్చు మిమ్మల్ని ఏమి అనకూడదు భలే న్యాయం వాక్స్వతంత్రం మన జన్మ హక్కు,ఒకసారి నగర మేయర్‌గా, శాసనమండలి సభ్యునిగా, శాసన సభ్యురాలిగా, ఇప్పుడు శాసన సభ్యుడుగా మీరు చేసిన అభివృద్ధి చూపండి ఆదిరెడ్డి కుటుంబం వారు.. ప్రజల శ్రేయస్సు చూడండి, మహిళల మాన ప్రాణాలను కాపాడండి, గంజాయి బ్లేడ్ బ్యాచులను నిర్మూలన చేయండి, క్రైమ్ రేట్ తగ్గించే ప్రయత్నం చేయండి, అప్పుడు ప్రజారంజక పాలన అంటారు.మైనర్ బాలిక మానభంగం, ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక బాలింత ప్రాణాలు కోల్పోయి పసి బిడ్డ అనాథ అయ్యింది కనీసం మానవతా దృక్పథంతో మీరు మీ టీడీపీ పార్టీ కనీసం పలకరించిన దాఖలాలు లేవు అసలు మీరు ఏమి చేస్తునట్టు..లిక్కర్ మాఫియా, ఇసుక మాఫియా, జూదం మాఫియా, దందాలు, సెటిల్మెంట్లు, మానభంగాలు, హత్యలు, కిడ్నాప్‌లు ప్రజాహింసక పాలన అంటారు.ఈ తప్పులను ఎత్తి చూపినందుకు పోరుషాలు వస్తున్నాయి అక్రమ కేసులు కూడా బనాయిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే అఫిషియల్ ఫేస్ బుక్ అకౌంట్‌లో ఒక మహిళ యొక్క స్వంత వ్యక్తిగత విషయాలను పోస్టులు పెడుతున్నారు అంటే ఎంత సంస్కారం ఉంది మీకు!! ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని మంచి పాలనను ప్రజలకు ఇవ్వండి అందరం హర్షిస్తాం లేదంటే విమర్శిస్తూనే వుంటాము ప్రతిపక్ష పార్టీ గా ఆది మా ప్రాథమిక హక్కు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శి వట్టికుటి కృష్ణవేణి, స్టార్ క్యాంపైనీర్ వాలంటీర్ విభాగం అధ్యక్షురాలు అనంత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 19 నుంచి సూర్యారాధన మహోత్సవాలు..

**కోటి కుంకుమార్చనకు మహిళలు తరలి రావాలి - కరపత్రం ఆవిష్కరించిన వడలి కుమార్ శర్మ**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మాఘమాస దశమ వార్షికంగా జనవరి 19 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం వరకు సూర్యారాధన పూర్వక మహాలక్ష్మి సహిత ఉచిత సౌభాగ్య కోటి కుంకుమార్చన కోలమూరు హెచ్ పి పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న పద్మాక్షి నగర్ లో బ్రహ్మశ్రీ వడలి కుమార్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించేందుకు సంకల్పించారు. ఈ బృహత్తర కార్యక్రమంలో భాగంగా శనివారం కార్యక్రమం జరిగే ప్రదేశంలో కరపత్రాల ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా యాగశాల నిర్మాణం, కుంకుమార్చనలకు ఏర్పాట్లు చేస్తున్నట్టు కుమార శర్మ వివరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు పాల్గొని భగవదను గ్రహం పొందాలని కోరారు. ప్రతీరోజు ఉదయం 8 గంటలకు ప్రారంభమై ఉదయం 10 గంటలకు ఉచిత కుంకుమార్చన, 12 గంటల నుంచి సూర్య తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రం 4 గంటల నుంచి మహాలక్ష్మి హారీమాలు, సాయంత్రం 6.30 గంటలకు విశేష హారతులు, నీరాజన మంత్ర పుష్పములు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో లభించే సూర్య తీర్థాన్ని స్వీకరించడం వల్ల అనారోగ్యం తొలగి సంపూర్ణ ఆరోగ్యం పొందుతారన్నారు. 25వ తేదీన రథ సప్తమి పర్వదినం రోజున సూర్య కళ్యాణం, 1వ తేదీన లక్ష్మీ నారాయణ కళ్యాణం, మహా పూర్ణాహుతి అన్న సమారాధానతో పరిపూర్ణమవుతుందని తెలిపారు. కుంకుమార్చనలో పాల్గొనే మహిళలు ముందుకు పేర్లు నమోదు చేసుకోవాలని కుమార శర్మ కోరారు. కార్యక్రమంలో రాజశేఖర్, పిఎల్ ఎన్ ప్రసాద్, నాడి జ్యోతిష్యం తాడి కేదారనాథ్, ప్రశాంత్, దేవీ ప్రకాష్, రమేష్, మూర్తి కొండబాలు, సూర్యనారాయణ, వరహాల బాబు, కాలెపు జయ, శ్యామల, బాయ్ ఆనాగేశ్వరి భక్తులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంగా రాజమండ్రి ప్రెస్ క్లబ్ ఎన్నికలు జరపాలి..

**జిల్లా కలెక్టర్ ప్రెస్ క్లబ్ సమస్యకు పరిష్కరించండి - ప్రెస్ క్లబ్ లావాదేవీలపై ఆడిట్ నిర్వహించాలి**
**కలెక్టర్ కీర్తి చేకూరి, జేసీ మేఘ స్వరూప్‌లను కలిసిన జేపీసీ పాత్రికేయుల బృందం**







**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజాస్వామ్యంగా రాజమండ్రి ప్రెస్ క్లబ్ ఎన్నికల జరపాలి అని రాజమండ్రి ప్రెస్ క్లబ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ మేఘస్వరూప్ పేర్కొన్నారు. ప్రత్యేకాధికారి పర్యవేక్షణలో ప్రెస్ క్లబ్ నిర్వహణ మరియు ఎన్నికలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మరియు జాయింట్ కలెక్టర్ మేఘస్వరూప్‌లను శనివారం జేపీసీ బృందం, వర్కింగ్ జర్నలిస్టులు పలువురు శనివారం మధ్యాహ్నం బొమ్మూరు స్థానిక కలక్టరేట్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ సమస్యను వారికి వివరిస్తూ గత ఏడు సంవత్సరాలుగా ప్రెస్ క్లబ్‌లో ఎటువంటి ఎన్నికలు నిర్వహించకుండా స్తబ్దతగా ఉందని, తక్షణమే దీనిపై చర్యలు తీసుకొని ఎన్నికలు జరిపించాలని వారు కోరారు. గడిచిన ఏడు సంవత్సరాల కు సంబంధించి లావాదేవీలపై, ఆడిట్లపై విచారణ జరిపించాలని, లావాదేవీలపై పలు అవనుమానాలు ఉన్నాయని, వాటపై విచారణ జరిపించి బహిర్గతం చేయాలని జేపీసీ సభ్యులు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మరియు జాయింట్ కలెక్టర్ మేఘ స్వరూప్లకు విన్నపించుకున్నారు. దానితోపాటుగా ప్రభుత్వమే ప్రెస్ క్లబ్ ఎన్నికల కోసం ఒక ప్రత్యేక స్పెషల్ ఆఫీసర్ నియమించాలని ఆయన సమక్షంలో ప్రెస్ క్లబ్ ఎన్నికలు నిర్వహించాలని కోరారు.

**స్పందించిన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు...**

కలెక్టర్ మాట్లాడుతూ డిసివోతో మాట్లాడి మరో రెండు, మూడు రోజుల్లో సమస్యత్మకంగా మారిన ప్రెస్ క్లబ్ సమస్యకు శాశ్వత పరిష్కార దిశగా కార్యచరణ ఉంటుందని హామి ఇచ్చారు. దీంతో జెవిసి బృందం సంతోషం వ్యక్తం చేశారు.

**రాజమహేంద్రవరం పార్లమెంటరీ**

# జిల్లా కార్యదర్శిగా గుర్రం వీరలక్ష్మి

**వీరలక్ష్మి శ్రీను దంపతులకు పలువురు అభినందనలు**



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరుకొండ మండలం నరసాపురం గ్రామానికి చెందిన గుర్రం వీరలక్ష్మి తెలుగుదేశం పార్టీ రాజమహేంద్రవరం పార్లమెంటరీ జిల్లా కార్యదర్శిగా నియామకం పట్ల నరసాపురం గ్రామస్తులు, పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు గుర్రం వీరలక్ష్మి శ్రీను దంపతులకు పెద్ద ఎత్తున అభినందనలు తెలియజేశారు. శనివారం గుర్రం దంపతులు నరసాపురం తెదేపా నాయకులు, గ్రామస్తులు, బూరుగుపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బొడ్డు వెంకటరమణ చౌదరిని మర్యాదపూర్వ కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బొడ్డు వీరలక్ష్మి శ్రీనులను అభినందిస్తూ, గ్రామంలో అందరితో కలిసి పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ సభ్యులు బత్తుల నాగేశ్వరరావు గుర్రం వీరలక్ష్మి శ్రీను దంపతులను అభినందిస్తూ, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పీతా శ్రీనుబాబు, పెదపాటి భీమరాజు, రొంగల శ్రీను, గుర్రం ఈశ్వరరావు,కోర్పు రాజేష్, పలువురు తెదేపా నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని తేజస్వికి అభినందన



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా "డిజిటల్ విధానం ద్వారా వినియోగదారులకు సత్వర న్యాయం" అనే విషయంపై ఆంగ్లం లో నిర్వహించిన వ్యాసరచన పోటీలో సీతానగరం మండలం బొబ్బిలంక హై స్కూల్ విద్యార్థిని రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి సాధించి 7,500 ప్రైజ్ మరియు సర్టిఫికెట్, పేమెంటును విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన రాష్ట్రస్థాయి వినియోగదారుల దినోత్సవ వేడుకల్లో తీసుకున్న సందర్భంగా, ఈరోజు పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోలా సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని సోడాదాసి తేజస్వినికి తర్ఫీదు ఇచ్చిన పాఠశాల హిందీ ఉపాధ్యాయిని మహమ్మద్ లాల్ రేష్మను గ్రామ సర్పంచ్ ఎం రామచంద్రరావు, తెలుగుదేశం నాయకులు పెండ్యాల అవిస్వామి, పోలిన కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందరేగా వారు మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులలో నిబడీకృతమైన శక్తి సామర్థ్యాలను వెలికి తీసి రాష్ట్ర స్థాయి వరకు తీసుకుని వెళ్లడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో పాఠశాల అవసరాలకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# స్వాధీనం చేసుకున్న పిడిఎస్ బియ్యం బహిరంగ విక్రయం : జేసీ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా పరిధిలో నిత్యావసర వస్తువుల చట్టం -1955 క్రింద 6-ఎ కేసులలో స్వాధీనం చేసుకున్న 3335.8286 క్వింటాళ్ల ప్రజా పంపిణి (పిడిఎస్) బియ్యంను నిబంధనల మేరకు బహిరంగ విధానంలో విక్రయించ నున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ /కలెక్టర్ (పౌర సరఫరాలు) వై.మేఘా స్వరూప్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బియ్యం విక్రయానికి సంబంధించి తేది: 05.01.2026న మధ్యాహ్నం 3.00 గంటలకు, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ (పౌర సరఫరాలు)ఛాంబర్ వద్ద, సంబంధిత అధికారుల సమక్షంలో ప్రక్రియ నిర్వహించబడుతుందని ఆయన వెల్లడించారు. ఈ ప్రక్రియలో పాల్గొనదలచిన వారు తేది: 03.01.2026 న జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంచిన పిడిఎస్ బియ్యం నమూనాలను పరిశీలించుకోవచ్చని మేఘా స్వరూప్ తెలిపారు..అలాగే, ఇందులో పాల్గొనే వారు నిర్ణీత నిబంధనల ప్రకారం రూ.50,000/- ధరావత్తు సొమ్మును చెల్లించి, నిర్దిష్ట నమూనాలో దరఖాస్తులు సమర్పించవలసి ఉంటుందని తెలిపారు. తప్పనిసరిగా జీఎస్టీ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ ప్రతిని సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఇప్పటికే 6-ఎ కేసులు నమోదు అయి పెండింగ్‌లో ఉన్న వ్యక్తులు లేదా సంస్థలు ఈ ప్రక్రియలో పాల్గొనుటకు అనర్హులని జిల్లా జాయింట్ కలెక్టర్ స్పష్టంగా తెలియజేశారు. ప్రభుత్వ నిబంధనలు, పారదర్శకతకు అనుగుణంగా ఈ విక్రయ ప్రక్రియ నిర్వహించ బడుతుందని ఆయన తెలిపారు.

**డిసెంబర్ 29న జిల్లాలో**

# 'మీకోసం' ప్రజాసమస్యల పరిష్కార వేదిక

**1100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా అర్జీల స్థితి తెలుసుకునే అవకాశం**
**9552300009 వాట్సప్ గవర్నెన్స్ 'మన మిత్రా' యాప్ ద్వారా సమర్థవంతంగా పౌర సేవలు : కలెక్టర్ కీర్తి చేకూరి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు డిసెంబర్ 29 (సోమవారం)న తూర్పు గోదావరి జిల్లాలో జిల్లా కలెక్టరేట్ నుంచి గ్రామ, వార్డు సచివాలయాల వరకు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం" కార్యక్రమాన్ని యథావిధిగా నిర్వహించ నున్నట్లు తూర్పు గోదావరి కలెక్టర్ కీర్తి చేకూరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, వాటికి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. అర్జీదారులు తమ వినతులను Meekosam.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే, నమోదు చేసిన అర్జీల పురోగతి మరియు స్థితిగతులను తెలుసుకునేందుకు 1100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా సమాచారం పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా వికలాంగులు, వృద్ధులు మరియు ప్రత్యేక అవసరాలు ఉన్న పౌరులకు అనుకూల వసతులు కల్పించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

**వాట్సప్ గవర్నెన్స్ - మన మిత్రా యాప్ ద్వారా పౌర సేవలు**

ప్రజలకు ప్రభుత్వ సేవలు, పౌర సేవలు మరింత సులభంగా, వేగంగా అందించేందుకు 9552300009 వాట్సప్ గవర్నెన్స్ 'మన మిత్రా' యాప్ ద్వారా 36 ప్రభుత్వ శాఖలకు చెందిన 700 లకు పైగా పౌర సేవలు సమర్థవంతంగా అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ప్రజలు ఈ సేవల ద్వారా సమాచారాన్ని పొందడంతో పాటు వివిధ సేవలను సులభంగా వినియోగించు కోవచ్చని పేర్కొన్నారు. ఈ సౌకర్యాలను ప్రజలు విస్తృతంగా ఉపయోగించుకొని ప్రభుత్వ సేవల ప్రయోజనాలను పొందాలని కలెక్టర్ కోరారు.

# ప్రమాద మలుపులో ఇసుక తొలగింపు

**దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ సేవలకు సర్వత్రా హర్షం**




**కొవ్వూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లాలోని గోదావరి తీరాన గల చిడిపి ఏటి గట్టు మలుపు దగ్గర గతంలో చాలా ప్రమాదాలు జరిగాయి. ఇంకా జరుగుతూనే ఉన్నాయి. బైక్స్, ఆటోలు, లారీలు ఇలా అన్నిరకాల ప్రమాదాలు జరగడం వలన కొందరు ప్రాణాలు కోల్పోయారు. మరికొందరికి కాళ్ళు చేతులు విరిగాయి. మరికొందరికి గాయాలు అయ్యాయి. ఇలాంటి మలుపులో ఎక్కువగా ఇసుక వలననే ప్రమాదాలు జరిగాయి. ఇక నుంచి ఎవరికి ప్రాణ నష్టం కలగకూడదని దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ ఏఎస్ఓ జోడాల వెంకట్, ప్రత్తిపాటి నాగరాజు, సర్వారాయుడు, అనపర్తి రాజు తదితరులు సంకల్పించారు. వెంటనే రంగంలో దిగి వాహనాలకు, ప్రయాణికులకు ఆటంకంగా ఉన్న ఇసుకను తొలగించారు. పలువురు అభినందించారు. ప్రాణం విలువ తెలిసిన వారే సమాజసేవ చెయ్యడానికి ముందుకు వస్తారు.

# నాణ్యమైన మెటల్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా వారాహి మెటల్స్

**ఘనంగా వారాహి మెటల్ క్రాఫ్ట్స్ ప్రారంభోత్సవం**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక రంగ్రీజుపేటలోని రత్నం పెన్ వర్క్స్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన వారాహి మెటల్ క్రాఫ్ట్స్ ను ప్రముఖ ఆడిటర్ విశ్వనాథ భాస్కర్ రామ్ శనివారం ప్రారంభించారు. మొదటి కొనుగోలును మాజీ ఎపిఐఐసి చైర్మన్ శ్రీఘాకోళ్ళపు శివరామ సుబ్రహ్మణ్యం చేశారు.గ్రాండ్ డిస్ప్లే ను మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, స్టోర్ ను మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు ప్రారంభించారు. ప్రారంభోత్సవం తరువాత జ్యోతిప్రజ్వలనను చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు తవ్వా రాజా చేశారు.విశిష' అతిథులుగా కోట్ల కనకేశ్వరరావు, ఎస్.కుమార్, మాటూరి రంగారావు, డాక్టర్ గ్రంథి అరవిందం, కూర్మదాసు ప్రభాకర్, పొలసానపల్లి హనుమంతరావు, మన్యం ఫణి కుమార్, నందెపు శ్రీనివాస్, యిన్నమూరి ప్రదీప్, బొలిశెట్టి శ్రీనివాస్, వాకచర్ల కృష్ణ,కాలేపల్లి ప్రసాద్, సత్యవరపు గోపాలకృష్ణ, బూర్లగడ్డ సుబ్బారాయుడు, తీగల రాజా, మన్యం నవీన్, కొల్లేపల్లి శేషయ్య,మద్దుల మురళిక ృష?, మండవల్లి విస్సు,ఎస్ సూర్య నారాయణ రెడ్డి,ఎస్ భాస్కర రెడ్డి,కె. సురేష్ రెడ్డి హాజరుకాగా చేబ్రోలు కృషా?రావు,చేబ్రోలు సూర్యనారాయణ (సూర్య) ఆహ్వానించారు. నాణ్యమైన మెటల్స్ కు కేరాఫ్ అడ్రస్ గా వారాహి మెటల్స్ ఉంటుందని సూర్యనారాయణ తెలిపారు.

సినీ వాయిస్ CINEMA

### కొంచెం స్లో అయినా..

# మొత్తానికి గెలిచేసిన ఛాంపియన్



యంగ్ హీరో రోషన్ మేక నటించిన లేటెస్ట్ మూవీ 'ఛాంపియన్'. క్రిస్మస్ సందర్భంగా థియేటర్లలో విడుదలైన ఈ సినిమా ఇప్పుడు సూపర్ జోష్‌తో దూసుకెళ్తోంది. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా ఫస్ట్ షో నుంచే పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద ఛాంపియన్ మూవీ కలెక్షన్స్ అదరగొడుతుంది. కొన్ని సినిమాలు కాస్త నెమ్మదిగా మొదలై.. ఆ తరవాత పరిగెడతాయి. ప్రేక్షకులని తమ ప్రపంచంలోకి లాగేస్తాయి. ఛాంపియన్ అలాంటి సినిమానే. ఈ చిత్రం మొదటి షో నుంచే సూపర్ టాక్ తెచ్చుకుంది. కొంచెం స్లో అనిపించిన సందర్భాలు ఉన్నప్పటికీ, మొత్తం మీద ఇది కంటెంట్‌తో, ఎమోషన్‌తో గెలిచిన సినిమా అనే అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. బైరాన్‌పల్లి సాయుధ పోరాటం నేపథ్యాన్ని, ఫుట్‌బాల్ ఆటగాడు మైఖేల్ సి విలియమ్స్ కథతో ముడిపెట్టి రూపొందించిన ఈ ఫిక్షనల్ స్టోరీ ఆసక్తికరంగా మొదలవుతుంది. పీరియాడిక్ వాతావరణాన్ని దర్శకుడు చాలా శ్రద్ధగా, నిజాయితీ తీర్చిదిద్దాడు. కథలో అవసరమైనంత డ్రామా, భావోద్వేగం సమతుల్యంగా కనిపిస్తాయి. మైఖేల్ (రోషన్) ఫుట్‌బాల్ ఛాంపియన్ ట్రాక్ కూడా కథలో కీలకంగా నిలుస్తుంది. అతను బైరాన్‌పల్లిలోకి అడుగుపెట్టిన తర్వాత వచ్చే కొన్ని సన్నివేశాలు కొంచెం నెమ్మదిగా అనిపించినా, ఇంటర్వెల్ సీక్వెన్స్ తో కథ ఒక్కసారిగా నెక్ట్స్ లెవల్ లోకి వెళ్తుంది . అక్కడి నుంచి సినిమా గ్రిప్ మరింత బలపడుతుంది. సెకండ్ హాఫ్లో తెలంగాణ సాయుధ పోరాటం, వారి లక్ష్యాన్ని చూపించిన తీరు నిజాయితీగా అనిపిస్తుంది. ప్రీ-ఇంటర్వెల్‌లో రోషన్ ఫుట్‌బాల్ ఆడే సన్నివేశం ప్రత్యేకంగా చెప్పుకోవాలి.. అది సినిమాకి హైలెట్. ఇక క్లైమాక్స్ విషయానికి వస్తే.. బైరాన్‌పల్లి పోరాటంని చూపించిన తీరు ప్రేక్షకులను సీట్లకు కట్టిపడేస్తుంది. గ్రాండ్ స్కేల్, ఎమోషనల్ ఇంటెన్సిటీ కలిసి క్లైమాక్స్‌ను సినిమాకి హార్ట్‌గా నిలబెట్టాయి. రోషన్ ఈ సినిమాలో తన బెస్ట్ ఇచ్చాడు. మైఖేల్ పాత్రలో ఒదిగిపోయాడు. ఎమోషన్, చరిత్ర, పోరాటం కలిసి ఛాంపియన్‌ని ప్రేక్షకుల మనసులో నిలబెట్టాయి. టైటిల్ కి తగ్గట్టుగానే ఈ సినిమా ఛాంపియన్‌గా నిలబడింది.

# వెజిటేరియన్స్‌కు బెస్ట్ ప్రోటీన్!

### మిల్కీ బ్యూటీ తమన్నా ట్రైనర్ షాకింగ్ రేటింగ్స్



వెండితెరపై మెరిసే చర్మంతో, పర్ఫెక్ట్ బాడీ షేప్‌తో మిల్కీ బ్యూటీగా పేరు తెచ్చుకున్న స్టార్ హీరోయిన్ తమన్నా భాటియా ఫిట్‌నెస్ రహస్యాలు తెలుసుకోవాలని ఎవరికి ఉండదు? ముఖ్యంగా శాఖాహారం మాత్రమే తీసుకునే వారు ప్రోటీన్ కోసం ఎక్కువగా 'వే ప్రోటీన్' పౌడర్ల మీద ఆధారపడుతుంటారు. అయితే ..వెండితెరపై మెరిసే చర్మంతో, పర్ఫెక్ట్ బాడీ షేప్‌తో మిల్కీ బ్యూటీగా పేరు తెచ్చుకున్న స్టార్ హీరోయిన్ తమన్నా భాటియా ఫిట్‌నెస్ రహస్యాలు తెలుసుకోవాలని ఎవరికి ఉండదు? ముఖ్యంగా శాఖాహారం మాత్రమే తీసుకునే వారు ప్రోటీన్ కోసం ఎక్కువగా 'వే ప్రోటీన్' పౌడర్ల మీద ఆధారపడుతుంటారు. అయితే, తమన్నాను ఎంతో కాలంగా ట్రైన్ చేస్తున్న ఫిట్‌నెస్ ఎక్స్‌పర్ట్ తాజాగా ఒక షాకింగ్ విషయాన్ని వెల్లడించారు. మనం రోజూ వాడే ప్రోటీన్ పౌడర్ల కంటే సహజంగా దొరికే ఒక ఆహార పదార్థం వంద రెట్లు మేలని ఆయన రేటింగ్ ఇచ్చారు. అది తింటే కేవలం ప్రోటీన్ మాత్రమే కాదు, జీర్ణక్రియకు అవసరమైన ఇతర లాభాలు కూడా ఉంటాయని ఆయన విశ్లేషించారు. అసలు ఆ ఫిట్‌నెస్ ట్రైనర్ ఎవరు? ఆయన రేటింగ్ ఇచ్చిన ఆ సూపర్ ఫుడ్ ఏంటి? తమన్నా భాటియాను ఫిట్‌గా ఉంచే బాధ్యత తీసుకున్న ప్రముఖ ట్రైనర్ దేవేష్? సింగ్ తాజాగా శాఖాహార ప్రోటీన్ వనరులను విశ్లేషించారు. సాధారణంగా జిమ్‌కు వెళ్లే వారు ప్రోటీన్ కోసం వే ప్రోటీన్ డబ్బాలను కొంటుంటారు. కానీ ఆయన మాత్రం గ్రీక్ యోగర్ట్ ను వే ప్రోటీన్ కంటే మెరుగైనదిగా రేట్ చేశారు. గ్రీక్ యోగర్ట్‌కు 10కి 9 పాయింట్లు ఇవ్వగా, వే ప్రోటీన్ పౌడర్‌కు కేవలం 8 పాయింట్లు మాత్రమే ఇచ్చారు. గ్రీక్ యోగర్ట్‌లో ప్రోటీన్‌తో పాటు ప్రోబయోటిక్స్ ఉండటం వల్ల ఇది పొట్ట ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, అదే సమయంలో కండరాల పెరుగుదలకు సహాయపడుతుందని ఆయన వివరించారు. కేవలం గ్రీక్ యోగర్ట్ మాత్రమే కాకుండా మరికొన్ని శాఖాహార వనరుల గురించి కూడా ఆయన ఆసక్తికరమైన రేటింగ్స్ ఇచ్చారు. మన ఇళ్లలో సాధారణంగా ఉండే పనీర్, సోయా చంక్స్ వంటి వాటిని కూడా ఆయన విశ్లేషించారు. సోయా చంక్స్ కు ఆయన 8 పాయింట్లు ఇచ్చారు. బరువు తగ్గాలనుకునే వారికి, ఎక్కువ ప్రోటీన్ తక్కువ ధరకు కావాలనుకునే వారికి సోయా ఉత్తమమని చెప్పారు. అయితే దీనివల్ల కొంతమందికి హార్మోన్ల ఇబ్బందులు వస్తాయని భావిస్తారు కాబట్టి మితంగా తీసుకోవడం మంచిదని సూచించారు. ఇక పనీర్‌కు కూడా ఆయన మంచి మార్కులే వేశారు, కానీ ఇందులో కొవ్వు శాతం కొంచెం ఎక్కువగా ఉంటుందని గుర్తు చేశారు. ఈ ఫిట్‌నెస్ నిపుణుడు ఇచ్చిన రేటింగ్స్ చూస్తే మన ఆహారపు అలవాట్లలో ఎలాంటి మార్పులు చేసుకోవాలో అర్థమవుతుంది. పప్పు ధాన్యాలకు ఆయన 6 మార్కులు ఇచ్చారు. ఇవి ఆరోగ్యకరమే అయినా, కేవలం ప్రోటీన్ కోసం వీటిపైనే ఆధారపడటం సరికాదని, వీటిలో కార్బోహైడ్రేట్లు కూడా ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. అలాగే గుడ్ల విషయానికి వస్తే, తెల్లసొనకు 9 మార్కులు ఇచ్చారు. ఇలా సహజమైన వనరుల నుంచి ప్రోటీన్ పొందడం వల్ల శరీరంపై ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని ఆయన అభిప్రాయపడ్డారు. తమన్నా భాటియా కూడా ఇలాంటి సహజమైన డైట్‌నే అనుసరిస్తూ తన ఫిట్‌నెస్‌ను కాపాడుకుంటోంది. శరీరానికి కావాల్సిన ప్రోటీన్ కోసం ఖరీదైన పౌడర్ల వెంట పడకుండా, మనకు అందుబాటులో ఉన్న గ్రీక్ యోగర్ట్, పనీర్, సోయా వంటి వాటిని ఎంచుకోవడం ఉత్తమమని ఈ విశ్లేషణ ద్వారా తెలుస్తోంది. ఫిట్‌నెస్ అంటే కేవలం కండలు పెంచడం కాదు, లోపల నుండి ఆరోగ్యంగా ఉండటం అని తమన్నా ట్రైనర్ చెప్పిన మాటలు అందరికీ వర్తిస్తాయి. మరి మీరు మీ డైట్‌లో ప్రోటీన్ కోసం గ్రీక్ యోగర్ట్ ట్రై చేస్తారా?

క్రీడా వాయిస్

# విజయ్ హజారే ట్రోఫీకి విరాట్, రోహిత్ శాలరీ ఎంత?

### ఐపీఎల్‌లో కోట్లు.. ఇక్కడ మాత్రం ఇంతేనా...



ప్రస్తుతం భారత క్రికెట్‌లో విజయ్ హజారే ట్రోఫీ సరికొత్త జోష్‌ను నింపుతోంది. ఇందుకు ప్రధాన కారణం టీమ్ ఇండియా దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ చాలా కాలం తర్వాత ఈ దేశవాళీ వన్డే టోర్నీలో బరిలోకి దిగడమే. ప్రస్తుతం భారత క్రికెట్‌లో విజయ్ హజారే ట్రోఫీ సరికొత్త జోష్‌ను నింపుతోంది. ఇందుకు ప్రధాన కారణం టీమ్ ఇండియా దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ చాలా కాలం తర్వాత ఈ దేశవాళీ వన్డే టోర్నీలో బరిలోకి దిగడమే. ఐపీఎల్ వేలంలో కోట్లు పలికే ఈ స్టార్లు, ఒక సాధారణ దేశవాళీ మ్యాచ్ కోసం ఎంత జీతం తీసుకుంటారనే విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ స్టార్ ఆటగాళ్లు కూడా మిగిలిన లోకల్ ప్లేయర్ల మాదిరిగానే బీసీసీఐ నిర్ణయించిన ఫిక్స్‌డ్ శాలరీనే తీసుకుంటున్నారు.అనుభవానికే పెద్దపీట.. స్టార్‌డమ్‌కు కాదు విజయ్ హజారే ట్రోఫీలో ఆటగాళ్ల జీతం వారి స్టార్‌డమ్ లేదా సోషల్ మీడియా ఫాలోయింగ్ ఆధారంగా ఉండదు. బీసీసీఐ నిర్ణయించిన లిస్ట్ ఏ మ్యాచ్‌ల అనుభవం ఆధారంగానే చెల్లింపులు జరుగుతాయి. ఐపీఎల్‌లో ఆక్షన్ ద్వారా ధర నిర్ణయించబడితే, ఇక్కడ మాత్రం అనుభవానికి తగ్గట్టుగా మూడు కేటగిరీలుగా జీతాలు ఇస్తారు. సీనియర్ కేటగిరీ (40 కంటే ఎక్కువ మ్యాచ్‌లు): వీరికి ఒక్కో మ్యాచ్‌కు రూ.60,000 ఇస్తారు. (విరాట్, రోహిత్ ఈ విభాగంలోనే ఉన్నారు). మిడ్-లెవల్ కేటగిరీ (21 నుంచి 40 మ్యాచ్‌లు): వీరికి మ్యాచ్‌కు రూ.50,000 చెల్లిస్తారు. జూనియర్ కేటగిరీ (0 నుంచి 20 మ్యాచ్‌లు): వీరికి ఒక్కో మ్యాచ్‌కు రూ.40,000 అందుతుంది. రిజర్వ్ బెంచ్ పై కూర్చునే ఆటగాళ్లకు ఇందులో సగం (రూ.30,000 నుంచి రూ.20,000 వరకు) లభిస్తుంది.

**అంతర్జాతీయ మ్యాచ్‌లతో పోలిస్తే ఇది తక్కువేనా?**

అవును, టీమిండియా తరపున ఆడేటప్పుడు బీసీసీఐ ఒక్కో వన్డే మ్యాచ్‌కు సుమారు రూ.6 లక్షల మ్యాచ్ ఫీజు ఇస్తుంది. అంటే విజయ్ హజారే ట్రోఫీలో వచ్చే జీతం అంతర్జాతీయ మ్యాచ్ ఫీజులో కేవలం 10 శాతం మాత్రమే. అయినప్పటికీ, కివీస్ సిరీస్ కోసం ప్రాక్టీస్ కోసం, ఫామ్ నిరూపించుకోవడానికి కోహ్లీ (ఢిల్లీ), రోహిత్ (ముంబై) ఈ టోర్నీని వేదికగా చేసుకున్నారు.

**అదనపు సంపాదన ఎలా?**

కేవలం మ్యాచ్ ఫీజు మాత్రమే కాకుండా, ఆటగాళ్లకు ప్రయాణ, ఆహార ఖర్చుల కోసం డైలీ అలవెన్స్ ఇస్తారు. ఒకవేళ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకుంటే మరో రూ.10,000 అదనంగా లభిస్తుంది. జట్లు నాకౌట్ దశకు లేదా ఫైనల్‌కు చేరుకుంటే బీసీసీఐ ఇచ్చే భారీ ప్రైజ్ మనీలో కూడా ఆటగాళ్లకు వాటా ఉంటుంది. విరాట్ కోహ్లీ ఇప్పటికే ఆంధ్రపై సెంచరీ బాది తన సత్తా చాటగా, రోహిత్ శర్మ సిక్కింపై సెంచరీ చేసి అభిమానులను అలరించారు.

# కోహ్లీనే దాటేశారు..

## విజయ్ హజారే ట్రోఫీలో కుర్రాళ్ల వీరబాదుడు..



ప్రస్తుతం దేశవాళీ క్రికెట్‌లో విజయ్ హజారే ట్రోఫీ మంటలు పుట్టిస్తోంది. టీమిండియా దిగ్గజం విరాట్ కోహ్లీ రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 208 పరుగులు (131, 77) చేసి ఫామ్‌లోకి వచ్చినప్పటికీ, ఐదుగురు కుర్రాళ్లు మాత్రం ఆయన కంటే వేగంగా పరుగుల వరద పారిస్తున్నారు. ప్రస్తుతం దేశవాళీ క్రికెట్‌లో విజయ్ హజారే ట్రోఫీ మంటలు పుట్టిస్తోంది. టీమిండియా దిగ్గజం విరాట్ కోహ్లీ రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 208 పరుగులు (131, 77) చేసి ఫామ్‌లోకి వచ్చినప్పటికీ, ఐదుగురు కుర్రాళ్లు మాత్రం ఆయన కంటే వేగంగా పరుగుల వరద పారిస్తున్నారు. కోహ్లీ రికార్డులను కూడా దాటేసి, పరుగుల వేటలో అగ్రస్థానంలో దూసుకుపోతున్న ఆ పంచ పాండవులు ఎవరో చూద్దాం.

1. దేవదత్ పడిక్కల్ (కర్ణాటక): కర్ణాటక ఓపెనర్ దేవదత్ పడిక్కల్ ప్రస్తుతం బీస్ట్ మోడ్‌లో ఉన్నాడు. ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ రెండు సెంచరీలు బాదిన పడిక్కల్, ఏకంగా 271 పరుగులతో టేబుల్ టాప్‌లో ఉన్నాడు. ఇతని సగటు 135.50 కాగా, స్ట్రైక్ రేట్ 106గా ఉంది. 22 ఫోర్లు, 10 సిక్సర్లతో ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపిస్తున్నాడు.

2. ధ్రువ్ షోరే (విదర్భ): విదర్భ బ్యాటర్ ధ్రువ్ షోరే రన్ మిషన్?లా మారిపోయాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ రెండు సెంచరీలు బాది 245 పరుగులతో రెండో స్థానంలో నిలిచాడు. ఇతని సగటు 245 కావడం విశేషం (ఒక ఇన్నింగ్స్‌లో నాటౌట్). 27 ఫోర్లు, 6 సిక్సర్లతో షోరే విదర్భకు వెన్నెముకలా నిలుస్తున్నాడు.

3. సమర్ గజ్జర్ (సౌరాష్ట్ర): సౌరాష్ట్రకు చెందిన సమర్ గజ్జర్ రెండు మ్యాచ్‌ల్లో 215 పరుగులు చేసి మూడో స్థానంలో ఉన్నాడు. ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీ బాదిన ఇతని బెస్ట్ స్కోరు 132 (నాటౌట్). నిలకడగా ఆడుతూ సౌరాష్ట్ర విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు.

4. ఆర్యన్ జుయల్ (ఉత్తరప్రదేశ్): యూపీ వికెట్ కీపర్ బ్యాటర్ ఆర్యన్ జుయల్ తన బ్యాటింగ్ పవర్‌తో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. రెండు మ్యాచ్‌ల్లో 214 పరుగులు జోడించి నాలుగో స్థానంలో నిలిచాడు. ఇతను కూడా ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీ బాదాడు. 16 ఫోర్లు, 9 సిక్సర్లతో బౌండరీల వర్షం కురిపిస్తున్నాడు.

5. స్వస్తిక్ పీపీ సమల్ (ఒడిశా): ఒడిశా బ్యాటర్ స్వస్తిక్ సమల్ తొలి మ్యాచ్‌లోనే డబుల్ సెంచరీ బాది రికార్డు సృష్టించాడు. రెండో మ్యాచ్‌లో డకౌట్ అయినప్పటికీ, తొలి మ్యాచ్ పరుగుల పుణ్యమా అని 212 పరుగులతో ఐదో స్థానంలో ఉన్నాడు. ఏది ఏమైనా కోహ్లీ 208 పరుగుల మార్కును ఈ ఐదుగురు యువ ఆటగాళ్లు అధిగమించడం విశేషం.




VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com